

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 20, జూన్ 2025 | 16 పేజీలు




# సంస్కరణల వైపు.. అడుగులు




- ఉత్తర్వులు జారీ చేసిన ఎన్నికల సంఘం
- కొనసాగుతున్న గుర్తింపు ప్రక్రియ
- ఈనెల 23 లోపు బిఎల్ఓ లకు గుర్తింపు కార్డులు
- 100 మీటర్ల దూరంలో మొబైల్ కౌంటర్లు ఏర్పాటు
- యువకులంతా ఓటు హక్కు వినియోగించుకునేలా కార్యాచరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త : ప్రపంచంలో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యక దేశం. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వాలు ఏర్పడతాయి. సమర్థవంతమైన పాలన అందించకపోతే ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలలో ప్రజలు సంక్షేమానికి కృషిచేసే పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తారు. ప్రజల విశ్వాసం ఉన్నంతవరకే రాజకీయ పక్షాలు అధికారంలో ఉంటాయి. ప్రజల నుండి వ్యతిరేకత వచ్చిన తర్వాత గద్దె దిగటం ఖాయం. 2లో

## దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికే ఉంది



16వ పేజీలో...






## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష 16లో


















## బోనం ఎత్తిన జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. మహిళలతో కలిసి బోనమెత్తింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వర్షాలు సక్రమంగా పండి పంటలు సమృద్ధిగా పండాలని ఆ పెద్దమ్మతల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్ వెంకటేశ్వర్ రావు, అనురాధ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పంబాల రాము, ముదిరాజ్ అధ్యక్షులు నీలం పెద్దులు, కంకునాల గంగరాజం, జైనాపురం రాజేందర్ భీమయ్య, గంగాధర్, సుజాత మహిళలు కుల సంఘ పెద్దలు భక్తులు తదితరులు ఉన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన గర్వందుల జితేష్ గౌడ్ భార్య శైలజ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంనాయకులు బాల ముకుందం గర్వింధుల గంగన్న సత్తిరెడ్డి కొండల్ రెడ్డి రవి తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అరాచక పాలనను రాహుల్ గాంధీ ఎండగడుతూ అనునిత్యం ప్రజల కోసం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తూ భారత దేశ ఉజ్వల భవిష్యత్ కోసం భారత్ జోడో యాత్ర చేపట్టిన గొప్ప వ్యక్తని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ఓడేడు గ్రామ కార్యదర్శి దాసరి చంద్రమౌళి గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రత్న కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు ఆకోజు అశోక్, తాటిపాముల శంకర్, గుడి కొండాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు లక్కం రాజు తదితరులున్నారు.

## పెద్దమ్మతల్లి బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లింగంపేట తాటిపల్లి గ్రామలలో పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ ఏఎంసీ చైర్మెన్ దామోదర్ రావు పంబల రాము నాదేం శంకర్ బక్కశెట్టి ఆంజనేయులు ఆయిలవేణి గంగాధర్ అభి రాజేందర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు

## అడుగులు వేసేలా సంస్కరణలు

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాలను గెలిపించవచ్చు, ఓడించవచ్చు. ఓటు ఒక ఆయుధం లాంటిది. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్నప్పుడే సమర్ధవంతమైన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి రాష్ట్రాలు తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది. సమర్ధవంతమైన ప్రభుత్వాలే ప్రజలకు మంచి పరిపాలన అందించగలుగుతాయి. ఈ క్రమంలోనే ఓటింగ్ వ్యవస్థను మరింత సరళీకృతం చేసేందుకు ఎన్నికల సంఘం సంస్కరణలు చేపడుతుంది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. యువత ఓటు హక్కును వినియోగించుకునేలా సంస్కరణలు చేపట్టింది. దేశ భవిష్యత్తు, ప్రభుత్వాల ఏర్పాటు యువతపై ఆధారపడింది. ఈ క్రమంలోనే యువతను పోలింగ్ కేంద్రాల వైపు నడిపించేలా ఎన్నికల సంఘము, అధికారులు చర్యలు చేపట్టారు. గతంలో 1500 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటర్ల సంఖ్యను 1200 కు తగ్గిస్తూ ఎన్నికల సంఘము ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇక జరగబోయే ఎన్నికలలో 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1200 మంది ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించే ప్రక్రియలో సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో మొబైల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్స్ అనుమతించరు. ఈ సమస్యను తీర్చేందుకుగాను ఎన్నికల సంఘము పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో మొబైల్ కౌంటర్లు ఏర్పాటు చేయనుంది. కాగా తక్కువ పోలింగ్ నమోదయ్యే పట్టణ ప్రాంతాల్లోనే 1200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు అధికంగా ఉండే అవకాశం ఉంది. ఇక బి ఎల్ ఓ లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నారు. ఓటర్ల జాబితా లను సవరించడంలో బిఎల్వోలు ప్రధాన పాత్ర వహిస్తారు. ఎన్నికల సంఘం వెబ్సైట్లో బిఎల్ఓల వివరాలను పొందుపరిచి ఈనెల 23 లోగా గుర్తింపు కార్డులు అందజేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం లోని కొలనూరు, మడక గ్రామం లో కాంగ్రెస్ అగ్ర నాయ కులు, భావి భారతానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సంద ర్భంగా సీట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మడక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గోషిక రాజేశం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యన్ని కాలరస్తున్న నియంత ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తున్న పోరాట యోధుడు, ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు భావి భారతదేశానికి కాబోయే ప్రధాని అని దేశ భవిష్యత్తు కోసమే నిరంతరం తపిస్తూ భారత్ జోడయాత్ర ద్వారా దేశమంతా పాదయాత్ర చేసి ప్రజలను చైతన్య పరిచి వారి సమస్యలను పార్లమెంట్లో వినిపించే వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి స్వీట్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుంచం మల్లయ్య, గాజుల శివశంకర్, కర్రే నారాయణ రెడ్డి, కొలిపాక వెంకట్, అటెపల్లి మధు పటేల్, కొనడపాల్కలా శివరాం, తుమ్మల అరవింద్, గోగు శ్రీనివాస్, మకోటి ఓదెలు, మూలశాల కొమురయ్య బొమ్మ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం కేశనపల్లిలో మాజీ ఎంపిటిసి పప్పు స్వరూప తండ్రి కొండవేన కనకయ్య గురువారం మృతి చెందాడు. భౌతిక కాయాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సందర్శించి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తదితరులున్నారు.

## కమ్యూనిస్ట్ పార్టీ పోరాటం ఎనలేది

### - సిపిఐ మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి గౌతం గోవర్ధన్

ముత్తారం, ప్రభాతవార్త.

కమ్యూనిస్ట్ పార్టీ పోరాటం ఎనలేదని సిపిఐ మంథని నియోజక వర్గ ఇన్ఛార్జి గౌతం గోవర్ధన్ అన్నారు. సిపిఐ ముత్తారం మండల మహాసభ సిహెచ్.బాపిరెడ్డి అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు కమ్యూనిజాన్ని ఆదరిస్తున్నారని, అనేక దేశాల్లో కమ్యూనిస్ట్ పార్టీలు అధికారంలోకి రావడమే ఇందుకు తారాణ్కమని అన్నారు. డిసెంబర్ 26న సిపిఐ పార్టీ వంద



సంవత్సరాల్లోకి అడుగు పెడుతున్న సందర్భంగా వాడవాడన గ్రామ గ్రామాన వంద వసంతాల ప్రారంభోత్సవాన్ని గనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా సిపిఐ జెండా ఉంటుందని అన్నారు. అనంతరం ముత్తారం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముత్తారం మండల కార్యదర్శిగా సిహెచ్.బాపురెడ్డి, సహాయ కార్యదర్శిగా గద్దె సమ్మయ్య, కోశాధికారిగా దేవనూరి రాజన్నతోపాటు 13 మంది కౌన్సెల్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ మహాసభలలో ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య, అయిత లక్ష్మయ్య, గద్దె సమ్మయ్య, దేవనూరి రాజన్న, రైతు శంకర్, నార్మల్ సమ్మయ్య, కటకం నర్సయ్య, గుమ్మడి సంపత్, మల్లన్న, వెల్తురు సంతు, సొమారపు మల్లన్న, కట్ల దేవేందర్ రెడ్డి, మల్లన్న తదితరులున్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను కొత్తగా చేరిన చిన్నారులకు గురువారం అక్షరాభ్యాసం చేయించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఎన్.హరిప్రసాద్ హాజరై ప్రారంభించారు. నూతనంగా పాఠశాలలో 35 మంది విద్యార్థులు చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.పద్మాదేవి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మల్లయ్య, ఉపాధ్యాయులు డి.మమత, కె.పద్మ, హైస్కూల్ ఉపాధ్యాయులు సిహెచ్.సునీల్, శైలజ, రాజేశ్వర్, టి.మల్లయ్య, వేణుగోపాల్, ప్రసుమతి, ప్రవీణ్ తదితరులున్నారు.

# మద్యం మత్తులో బైక్‌ను ఢీకొన్న కారు : వ్యక్తి మృతి

తంగళ్ళపల్లి ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల శివారు ప్రాంతంలో ఎదురుగా వస్తున్న బైకును కారు ఢీ కొట్టడంతో చింతలఠాన ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన కుర్మా నరేష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలై మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మద్యం మత్తులో ఇద్దరు యువకులు హల్చల్ చేస్తూ కార్ తో ఎదురుగా వస్తున్న బైక్ ను వేములవాడ పట్టణానికి చెందిన మిరియాల శ్రీకాంత్ అనే వ్యక్తి చింతల ఠాన ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన కురుమ నరేష్ అనే వ్యక్తికి ఢీ కొట్టాడు.స్థానికులు నరేష్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నరేష్ మృతి చెందాడు.మృతుడు టిప్పర్ డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు సమాచారం.మృతునికి భార్య,ముగ్గురు కూతుర్లు ఉన్నారు.కారుతో ఆక్సిడెంట్ అయిన వ్యక్తికి ఏమన్నా అయితే ఎలా అని ఆ యువకులను నిలదీస్తే పదేళ్ల జైలుకు పోతామంటూ దురుసుగా ప్రవర్తిం చారు.వీరికి పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా ఒకరికి 217,మరికొరికి 145 వచ్చిందని పోలీసులు తెలిపారు.ఆ ఇద్దరు యువ కులను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శవ రాజకీయాలు మానుకో కేటీఆర్

### ◆కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేటీఆర్ శవ రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకుసాపూర్ మాజీ ఎంపీటీసీ కరకవేణి కుంటయ్య మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని అన్నారు.కుంటయ్య చావుతో మండలంలో శవ రాజకీయాలు చేస్తూ లబ్ధి పొందే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్టం అనేది ఎవరికీ చుట్టం కాదు.చట్టం అందరికీ ఒకేలా ఉంటుందన్న విషయాన్ని కేటీఆర్ మర్చిపోయి కుంటయ్య మృతిలో కారణాలు వెతుక్కుంటూ కాంగ్రెస్ నాయకుల ఆకృత్యాల వల్లే మృతి చెందాడని అనడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులకు, పార్టీకి ఎలాంటి సంబంధం లేదు,రియల్ ఎస్టేట్ వ్యాపారంలో గతంలో వీరందరూ కలిసి వ్యాపారాలు చేసుకునేవారని దీనిలో భాగంగా ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకునే వరకు వెళ్లిందని తెలిపారు.ఆ సందర్భంలో 2023 సంవత్సరంలో మల్యాల నాగరాజు వద్ద కొనుగోలు చేయడం జరిగిందని ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే కేటీఆర్ మంత్రిగా ఉన్నపుడే జరిగిందని కుంటయ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి నాగరాజును పోలీసులు జైలుకు పంపడం జరిగిందని వెల్లడించారు.ఇదే కుంటయ్య మరో వ్యక్తికి భూమిని అమ్మి సొమ్ము చేసుకొని అట్టి భూమిని చూపించకపోవడంతో అతనిపై భూమి కొన్న వ్యక్తులు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వీటిపై కొంతమంది బిఆర్ఎస్ నాయకులు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల కేటీఆర్ మాట్లాడిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మరోసారి కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేస్తే చూస్తూ సహించమని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండపల్లిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

చందుర్తి జూన్ 19 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు న్యాత నవీన్ ఆధ్వర్యంలో భారతదేశ బావి ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి, డిజిటలైజేషన్ ద్వారా విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేస్తోందన్నారు. ప్రతి గ్రామ పాఠశాలకు సాంకేతిక వనరులు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపూరి బాలు, అశోక్, పల్లప్ ఇసాక్, కుమ్మరి స్వామి, నరేష్, సాగర్ ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# సరైన పత్రాలు,నంబర్ ప్లేట్ లేని వాహనాల సీజ్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



సరైన పత్రాలు, వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడిపే వాహనాలను గుర్తించి సీజ్ చేస్తున్నామని ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు. గొల్లపల్లి మండల కేంద్రంలో గురువారం ఉదయం 10 గంటలకు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్స్ సరిగా లేని 11 వాహనాలు గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేశారు.పత్రాలను పరిశీలించి నెంబర్ ప్లేట్లను బిగించి వాహనదారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులను కట్టడి చేయడం అసాంఘిక శక్తులను అణచివేయడం నేరాలను అదుపు చేయడానికి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తనిఖీలలో భాగంగా వాహనాలకు సరైన పత్రాలు , నెంబర్ ప్లేట్లు లేకున్నా వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని వాహన దారులకు సూచించారు. ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే పోలీసుల లక్ష్యమని అన్నారు. మండలంలో ఎవరైనా అనుమాస్పదంగా కనిపిస్తే 100కు డయల్ చేయాలని అన్నారు.హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ గౌడ్, కానిస్టేబుల్ లు వేణు,లక్ష్మణ్ ఉన్నారు.

# టిబి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### - టిబి అలర్ట్ ఇండియా ప్రోగ్రాం జిల్లా అధికారి శ్రీనివాస్

ముత్తారం, ప్రభాతవార్త:

టిబి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని టిబి అలర్ట్ ఇండియా ప్రోగ్రాం జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 5 సబ్ సెంటర్ల టిబి సర్వైవర్ల డాటాను ఆయన గురువారం తీసుకున్నారు. అనంతరం వారితో మాట్లాడారు. క్షయ నివారణకు అన్ని రకాల మందులు లభిస్తున్నాయని, వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే వెంటనే నయం చేయవచ్చని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధికి మందులు ఉచితంగా లభిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు, గ్రేస్‌మణి ఉన్నారు.

# జాప్యంతో నిరుత్సాహ సంకేతాలు వెలువడే ప్రమాదం

### హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ వాస్తవ లాభాల గణాంకాల ప్రకటన, తదుపరి లాభాల విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా పదే పదే జాప్యం చేస్తోందని, దీని వల్ల విశ్వసనీయ, అంకిత భావంతో కూడిన శ్రామిక శక్తి నుంచి నిరుత్సాహ సంకేతాలు వెలువడే ప్రమాదం ఉందని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 3 ఏరియా నాయకుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి సాధించిన గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్ చేయబడిన లాభాల గణాంకాలను తక్షణమే యాజమాన్యం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు ఒక లేఖ రాసినట్లు తెలిపారు. సింగరేణి కార్మికులు 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించి వారి నిబద్ధతను, కృషిని మరోమారు రుజువు చేసుకోవడం జరిగిందని తెలిపారు. వార్షిక లాభంలో 35 శాతం వాటాను పంపిణీ చేశాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఖాజా మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ, కొమ్ము మధునయ్య, వీరయ్య, మల్లారెడ్డి, రామకృష్ణ, అయాజుద్దీన్, అలీం, రాజేందర్, రాజశేఖర్, అంజి, డేవిడ్ రాజు తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# వేములవాడ అర్బన్ మండలంలో కారు బీభత్సం

### ◆ కారు డ్రైవర్ అతి వేగంతో ఇద్దరు మృతి

### ◆కారు డ్రైవర్ తోపాటు మరొకరికి తీవ్ర గాయాలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





కారు డ్రైవర్ అతి వేగం ఇద్దరు యువకుల మృతికి కారణమైంది.. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో సిరిసిల్ల నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు డ్రైవర్ వేగంగా వెళ్తూ వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం వద్ద నడుచుకుంటూ వెళ్తున్న గుంటూరుకు చెందిన కార్మికుడు సదయ్య దర్శి ని ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. అయినా కారు ఆపకుండా వేగంగా వెళ్లి రెండు కిలోమీటర్ల దూరంలోని ఆరెపల్లి వద్ద ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో వేములవాడ సుబ్రహ్మణ్యంనగర్ కు చెందిన మల్యాల పండరీనాథ్ అక్కడికక్కడే మృతి చెందగా.. వెనుక కూర్చున్న అతడి స్నేహితుడు చందుకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఢీకొన్న అనంతరం కారు వేగంగా వెళ్లి బండరాళ్లకు తాకింది. ప్రమాదాలకు కారణమైన కారు డ్రైవర్ కు సైతం తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.. గుంటూరుకు చెందిన దర్శి ఉపాది నిమిత్తం రుద్రవరంలో ఉంటూ సంకెపల్లిలోని ఇటుకల తయారీ పరిశ్రమలో పనిచేస్తున్నారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. పండరీనాథ్ కు ఇటీవలే వివాహం జరిగింది. బోయినపల్లి మండలం మాన్వాడలోని తన అత్తగారి ఇంటిలో విందు కార్యక్రమానికి వెళ్లి స్నేహితుడితో కలిసి ద్విచ క్రవాహనంపై తిరిగి వస్తున్నారు. క్షణాల వ్యవధిలో ఇద్దరు మృతిచెందగా బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదం అలముకుంది. ప్రమాదం జరిగిన తీరు స్థానికులను కలవరపాటుకు గురి చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ పట్టణ ఎస్సై చల్ల వెంకట్రాజం తెలిపారు.

# జగిత్యాల రూరల్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

### ◆ 25 వాహనాలను సీజ్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కరీంనగర్ రోడ్‌లోని ధరూర్ బైపాస్ రోడ్



వద్ద ఎస్‌పి జగిత్యాల జిల్లా అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సబ్ ఇన్స్పెక్టర్ సదాకర్ పోలీస్ సిబ్బంది గురువారం రోజున స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని 25 వాహనాలను సీజ్ చేసి అట్టి వాహన డ్రైవర్లకి జరిమానా విధించి కౌన్సిలింగ్ నిర్వహించారు.

# నాటు కోళ్ల ఫామ్ పై కుక్కల దాడి

### 31 కోళ్లు మృతి

జగిత్యాల రూరల్ ప్రభుత్వ వార్త:



జగిత్యాల మండలం రూరల్ హన్మాజీ పేట గ్రామం లో గొడుగు సురేష్ కు చెందిన నాటు కోళ్ల ఫామ్ పై కుక్కలు గురువారం ఉదయం మూకుమ్మడిగా దాడి చేసి సుమారు 31 నాటుకోళ్లను చంపివేసినట్లు నాటు కోళ్ల ఫామ్ యజమాని సురేష్ తెలిపారు. ఈ సంఘటనలో సుమారు 20 వేల నష్టం జరిగిందన్నారు అధికారులు స్పందించి కుక్కల దాడి నుండి కాపాడి కుక్క లను గ్రామంలో తిరుగకుండా కట్టడి చేయాలని హన్మాజీ పేట గ్రామస్తులు కోరారు.

# ప్రతి పేద విద్యార్థికి ప్రభుత్వ అండ

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు ప్రారంభం**

**ఎన్నో ఏళ్ల కల సాకారం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**కళాశాలకు 1 లక్ష రూపాయల కార్పస్ ఫండ్ అందజేసిన ప్రభుత్వ విప్**



**మేడిపల్లి, ప్రభాతవార్త :** ప్రభుత్వ కళాశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రతి పేద విద్యార్థికి ప్రభుత్వం అండగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. గురువారం మేడిపల్లి మండల కేంద్రంలో ఇటీవల మంజూరు అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడిపల్లి మండల కేంద్రంలో గత కొన్ని సంవత్స రాలుగా ఎదురుచూసిన ప్రభుత్వ కళాశాల మంజూరి అయి నేడు తరగతుల ప్రారంభోత్సవం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఒకే మండలానికి రెండు కళాశాలలు తీసుకు రావడం జరిగిందని తెలిపారు. ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని, ఇప్పటికే రాష్ట్రంలోని గురుకులాల్లో డైట్ చార్జీలు 40!!, కాస్మోటిక్ చార్జీలు 200!! పెంచారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే విద్యార్థులందరికీ ఒకే రకమైన నాణ్యమైన రుచికరమైన పౌష్టిక ఆహారం అందించడానికి ఒకే మెను తయారుచేసి అందిస్తున్నామని వివ రించారు. ప్రభుత్వం నాణ్యమైన ఉపాధ్యాయు లతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రజా ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియా మకాలను చేపట్టారన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు చేశారని పేర్కొన్నారు..రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.గత పదేళ్లుగా నిరక్ష్యాన్లికి గురైన విద్యలో మార్పు తీసుకువచ్చి, పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు..రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను స్వంత బిడ్డల వలె చూసు కుంటుందన్నారు రాష్ట్రంలో విద్య సంవత్సరం మొదలు కాక ముందే రాష్ట్రంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం కూడా పాఠశాల ప్రారంభం రోజునే దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణి చేయడం జరుగు తుందన్నారు..కళాశాలకు పలువురు ప్రముఖుల కార్పస్ ఫండ్ అందజేత. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పలువురు కార్పస్ ఫండ్ ను అందజేశారు.. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 1 లక్ష రూపాయలు, మాజీ సర్పంచ్ రాజా గౌడ్ రూ.1 లక్ష 1వెయ్యి 16, చేపూరి నాగరాజు రూ. 1లక్ష, తేలు నరేష్ రూ.1 లక్ష, నరేష్ రెడ్డి రూ. 50వేలు , ఇతరులు కార్పస్ ఫండ్ అందజేశారు..ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలుమేడిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..త్వరలోనే చందుర్తి మోత్కరావు పేట రోడ్డు పనులు ప్రారంభంఉమ్మడి మండల ప్రజల చిరకాల వాంఛ చందుర్తి మోత్కరావుపేట్ రోడ్డు నిర్మాణం ప్రారంభం కానందాన్ని తెలిపారు.. ఇప్పటికే అడవి శాఖ అనుమతులు వచ్చిన నేపథ్యంలోనే అతి త్వరలో ప్రారంభం చేసుకుని రోడ్డును ప్రజలకు అంకితం చేయడం మాత్రం తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట ప్రభుత్వ అధికారులతో పాటు పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేషరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్, వైస్ ఛైర్మెన్ రాజిరెడ్డి మాజి జడ్పీటీసీ కుందారపు జలెందర్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజి ఎంపీటీసీ శంకర్, మాజీ సర్పంచ్ నర్సయ్య, నర్సా రెడ్డి, శ్రీపతి రాజేశ్వర్, మేదరి లాజర్. కార్యకర్తలు విద్యార్థులు ఎమ్మెల్యే శ్రీనివాస్ కు వినతి మేడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్, వేములవాడ ఎమ్మెల్యే శఆది శ్రీనుకు గెస్ట్ లెక్చరర్లు తమ సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నాలుగు నెలలుగా వేతనాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తూ కళాశాల అభివృద్ధి కొరకు పాటు పడుతున్న అతిధి ఆధ్యాపకుల వేతనాలను మంజూరు చేయాలన్నారు. గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్ రిక్రూట్మెంట్ ద్వారా డిస్టర్బ్ అయిన గెస్ట్ లెక్చరర్ అందర్నీ తిరిగి మళ్లీ విధుల్లోకి తీసుకునే విధంగా అడ్జస్ట్మెంట్ చేయాలని వినతిపత్రంలో పేర్కొనడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గెస్ట్ లెక్చరర్స్ రూ. 42వేల పెంపు, మా యొక్క సర్వీసులను మాట్స్ గా మార్చమని ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గుర్రాల సాయి కృష్ణ, సభ్యులు అరుణ్, రాంబాబు లక్ష్మణ్, జ్ఞానేశ్వర్లు పాల్గొన్నారు

## కోరుట్ల వార్త

## విద్యార్థులకు పెన్సిల్స్, చాక్లెట్స్ పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని కల్లూరు రోడ్డు ప్రాథమిక పాఠశాల యస్స్, ఆర్ యస్ పి క్యాంప్ గడి పాఠశాలలో అందే లక్ష్మి అంబరీష్ పెద్ద కుమారుడు అందే విక్యత్ పుట్టినరోజును పురస్కరించుకొని గడి పాఠశాల విద్యార్థులకు చాకోలెట్లు, పెన్సిల్, ఎరేజర్, షర్పెనర్ లను అందించి పిల్లల మధ్య ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు మాట్లాడుతూ పాఠశాలలో పుట్టిన రోజు జరుపుకోవడం, విద్యార్థులకు వారికి ఉపయోగపడే వస్తువులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేఖ, సురేందర్, ధన లక్ష్మి, సుమలత, యువత నాయకులు రుద్ర విఘ్నేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించడం లక్ష్యంగా ఈనెల 28న తేద కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ జాబ్ మేళాలో 50కి పైగా కంపెనీలు పాల్గొంటాయని, పదవ తరగతి నుండి డిగ్రీ, పీజీ వరకు చదివిన విద్యారులందరూ అర్హులేనన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలనుకుంటున్న యువత క్యూఆర్ కోడ్ ద్వారా ఎన్రోల్ కావాలన్నారు.

## నూతనంగా ఎన్నికైన రాజరెడ్డి కి సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ మహాసభలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన కోరుట్ల పట్టణానికి చెందిన నేటి ఉదయం తెలుగు డిజిటల్ దినపత్రిక ఎడిటర్ బలిజ రాజరెడ్డిని పలువురు ప్రజా ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉయ్యాల నరసయ్య ,వన తలుపుల మురళి, ప్రకాష్, ఉయ్యాల శోభన్ ,సామల వేణుగోపాల్, బద్ది మురళి, కల్లూరి దేవయ్య, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, గాడేల రాజు తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా సాయిరామ దేవాలయంలో సాయిరామ దేవాలయం నూతన కార్యవర్గం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు టెంకాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, రాబోయే రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు లో భాగంగా కంపోస్టు తయారీ




**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ సూచనలతో కల్లూరు రోడ్ లో గల జిల్లా ప్రాథమిక బాలికల పాఠశాలలో కంపోస్ట్ పిట్ యూనిట్ ఏర్పాటు, కంపోస్ట్ ఎలా తయారు చేయాలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు . తయారు చేసుకున్న ఎరువుని స్కూల్లో ఉన్న పండ్ల చెట్లకు, పూల చెట్లకు ఎరువుని వాడవచ్చని, విద్యార్థులతో మీ ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త వేరుచేసి తడి చెత్త తో ఇంటి వద్దనే ఎరువు తయారు చేసుకొని పొడి చెత్తను మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే అనర్థాలను యాత్రలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు ముక్కెర హేమంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### ◆ కేక్ కట్ చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను జగిత్యాల లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ ఇందిరా భవన్ లో మాజీ వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బర్త్ డే కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు.అనంతరం మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ... రాహుల్ గాంధీ జన్మదినం మనందరికీ కూడా శుభదినంగా భావించాలన్నారు.అలాగే కాంగ్రెస్ నాయకులు అల్లాల రమేష్ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్,కొత్త మోహన్, పిప్పరి అనిత, పుప్పాల అశోక్, బండ శంకర్,అనుమల్ల చంద్రం, రమేష్ రావు, నక్క జీవన్,రాజేందర్, గంగాధర్, నేహాల్, రఘువీర్ గౌడ్, మాజీ సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.



# కార్యదర్శుల కఠోర శ్రమ.. రేయి, పగలు ఇందిరమ్మ ఇండ్ల సర్వే

### ◆ రాత్రి 10 గంటల వరకు గ్రామాల్లో సర్వే

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గ్రామ కార్యదర్శులు ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో రెయి పగలు పనిచేస్తూ నిరంతరం శ్రమిస్తున్నారు. సాయంకాలమే డ్యూటీ సమయం అయిపోయినప్పటికీ మండలంలోని పలు గ్రామాలలో గ్రామ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు రాత్రి పది గంటల వరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. మండలంలోని తుంగూరు గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి వసీం, గ్రామ కార్యదర్శి మల్లికార్జున్, మల్టీపర్పస్ వర్కర్లు సంతోష్ లచ్చన్న గంగాధర్ ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేసి రికార్డు అందజేయడానికి తగిన సమయంలో గ్రామ సర్వే పనులు పూర్తి చేసి అందజేయాలని కఠినంగా శ్రమిస్తున్నారు. బుధవారం రోజున రాత్రి సమయంలో కొత్తపేట వార్డులో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు యి , ఇందిరమ్మ కమిటీ వారు ఆమోదించిన అర్హులైన వారికోసం ఖచ్చితమైన సర్వే చేస్తూ, ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎవరు అర్హులు ఎవరు అర్హులు కారు లిస్టులో ఇచ్చినవారు ఇల్లు కట్టుకోవడానికి అర్హులా కాదా అని పూర్తి వివరాలు సేకరిస్తూ అర్హులైన వారు ఇల్లు కట్టుకోవడానికి తగిన స్థలం ఉందా లేదా అన్ని పరిశీలిస్తూ పూర్తి వివరాలను నమోదు చేస్తున్నరు. ఈ సర్వేలో భాగంగా ప్రత్యేక అధికారి గ్రామ కార్యదర్శి నిక్కచ్చిగా వ్యవహరిస్తూ కచ్చితంగా అర్హులైన వారికి ఇండ్లు అందాలని ఎవరి ఒత్తిడికి లొంగకుండా లిస్టులో ఉన్న వారి పేర్లు వారి ఇంటి పరిసరాలు పరిశీలించిన అర్హులైన వారి వివరాలు రికార్డ్ చేసి పంపిస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు వేయటంలో ఆలస్యం జరగడంతో అధికారుల పైన అధిక ఒత్తిడి ఉన్నప్పటికీ తమ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ రాత్రి వేళల్లో కూడా సర్వేను నిర్వహిస్తూ తగిన సమయానికి రిపోర్ట్ అందజేయాలని కృషి చేస్తున్న గ్రామ కార్యదర్శి, మండల ప్రత్యేక అధికారులను గ్రామస్తులు అభినందించారు.



# వార్డుల్లో దోమల నివారణకు చర్యలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని జగిత్యాల పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం దోమల నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. పట్టణంలోని 10, 13, 30, 8, 4 వార్డుల్లో చెత్తను తొలగించి దోమల నివారణ రసాయనాన్ని స్ప్రే చేశారు. మురుగునీటి నిల్వలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ వర్షాకాలం లో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలలో మురుగునీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పాత వస్తువులు ఇంటి పరిసరాలనుండి తొలగించాలన్నారు. నీటి కుండీలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేశ్వర్ రెడ్డి, వెంకటరమణ, శ్రీకాంత్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్చకుల సమస్యలు పరిష్కరించాలి

### ◆సీఎం సలహాదారుకు అర్చకుల వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రంలో ఆలయ అర్చకుల సమస్యలు పరిష్కరించాలని, వారి సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ వీరశైవ అర్చక సమాఖ్య అధ్యక్షులు గుంటి జగదీశ్వర్ కోరారు.గురువారం సచివాలయంలో గుంటి జగదీశ్వర్ సీ ఎం సలహాదారు నరేందర్ రెడ్డిని కలిసి అర్చకుల సమస్యల గురించి వివరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపాలని విజ్ఞప్తి చేశారు. జగదీశ్వర్ వెంరాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డా. రియాజ్, రాష్ట్ర ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, ఎస్. ఉమా మహేశ్వర్ తదితరులు ఉన్నారు.

# ఆయిల్ బాల్స్ తో దోమల నివారణ

### ◆శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో, నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా మున్సిపల్ పక్షాన దోమల నివారణకు చర్యలు చేపట్టామని జగిత్యాల మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గంగిలి మహేశ్వర్ రెడ్డి చెప్పారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని 4,8,10,13,30 వార్డుల్లో డ్రైనేజి లు శుభ్రం చేసి,చెత్త, చేదారం తొలగించడమే కాకుండా ఇళ్లల్లో నీటి నిలువలు ఉండకుండదని ప్రజలకు



సూచించారు. నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంద కుండా మున్సిపల్ సిబ్బంది ఆయిల్ బాల్స్ వేసి మందు పిచి కారీ చేశారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, వెంకట రమణ, శ్రీకాంత్ జవాన్లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# నిరక్షరాస్యులకు ఓపెన్ స్కూల్స్ అడ్మిషన్స్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా డి.సి.ఇ.బి. కార్యాలయంలో గురువారం ఉల్లాస్ మరియు టాస్ మొబైల్ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులు మరియు అక్షరాస్యులు, 10వ తరగతి పరీక్ష రాయుటకు అర్హులు, అని, ఇంటర్మీ డియట్ పరీక్ష రాయుటకు అర్హులు అయిన వారిని గుర్తించి ఈ సంవ త్సరంలో జరుగుతున్న ఓపెన్ స్కూల్స్ అడ్మిషన్స్ లో చేర్పించాల్సిందిగా ఆయన కోరారు. ఓపెన్ ఎస్ఎస్సి మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ఈనెల 12వ తారీకు నుండి జూలై 12 వ తారీకు వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చేర్చుకోబడుననీ జగిత్యాల జిల్లాలో ఉన్న 11 స్కూల్స్ అధ్యయన కేంద్రాలలో చేరవచ్చును.అన్నారు ఈ శిక్షణ కార్యక్రమం లో కరీంనగర్ జిల్లా ఓపెన్ స్కూల్స్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు ప్రతాప్ రావు మరియు పెద్దపెల్లి జిల్లా ఏపీవో శ్రీనివాస్ మెప్మా అధికారి పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు మొబైల్ నెంబర్ 8309212661,98492 66786కు సంప్రదించగలరు.

# బడిబాటలో భాగంగా పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో బడిబాటలో భాగంగా గురువారం రోజు జిల్లా విద్యాధికారి కే రాము మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లు కొల్వాయి, తుంగూర్ పాఠశాలలను సందర్శించారు.ఇందులో భాగంగా ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు.డిజిటల్ అవేర్నెస్ డేలో భాగంగాఐఎఫ్ పి ప్యానల్స్ వినియోగించాలని బడిబాటలో భాగంగా స్పోర్ట్స్ డే నిర్వహించాలని సూచిం చారు. పాఠశాలలో విద్యార్థులకు అం దించే మధ్యాహ్న భోజనం పరిశీలించి,తనిఖీ చేసి మధ్యాహ్న భోజనానికి సంబంధించి పలు సూచనలు చేశారు. విద్యార్థిని విద్యార్థులతో మధ్యాహ్న భోజనం, పాఠశాలలోని వసతుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల విద్యాధికారి నాగభూషణం, తుంగుర్ పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భాస్కర్ రెడ్డి, కొల్వాయి పాఠశాల హెడ్మాస్టర్ సత్యరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంను కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఇటీవలే రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ చేపట్టిన సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం హైదరాబాద్ లోని మంత్రి పొన్నం చాంబర్ లో కలిసి పుష్ప గుచ్చం అందించి, శాలువాతో సన్మానించి ఒకరికొకరు పరస్పరం అభినందనలు తెలిపారు.

# రాహుల్ గాంధీతోనే దేశాభివృద్ధి

◆ ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

◆ కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



పట్టణంలోని జువ్వాడి భవన్‌లో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ తోనే దేశాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి వేడుకుంటున్నట్లు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో మరిన్నీ ఉన్నత పదవులను అవరోదియించాలి కోరుకుంటు న్నానన్నారు. ఈ జన్మదిన సంబరాలలో జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, మాజీ ఇబ్రహీంపట్నం ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయన సురేష్, నునుగొండ నరేష్ కుమార్, బత్తుల భరత్ , మొహమ్మద్ ముఖిం, పన్నాల మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ◆ సుజిత్ రావ్ నివాసంలో రాహుల్ గాంధీ వేడుకలు...

మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు వారి నివాసములో గురువారం లోక్ సభ పతి పక్షనేత,ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కూన గోవర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన కేకును మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కట్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ కాబోయే బావి భారత ప్రధాని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్,కల్లెడ గంగాధర్,ఎండి జాఫర్,ఇప్పపెల్లి గణేశ్,బైండ్ల శ్రీకాంత్,కోరే రాజ్ కుమార్,కనక దినేశ్,మహేష్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ◆కాంగ్రెస్ నాయకులు షాకిర్ ఆధ్వర్యంలో...



రాహుల్ గాంధీ భారత ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి అన్నారు గురువారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పట్టణంలో సోనియా గాంధీ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాకీర్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. దేశంలో కుల గణన కోసం కృషి చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడబోతున్నామని పేద, బడుగు బలహీన వర్గాలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సోనియాగాంధీ సమాఖ్య అధ్యక్షురాలు పిట్ల లావణ్య, ఉపాధ్యక్షురాలు స్వప్న, ఇరగదిండ్ల లక్షి ్మ, నర్సమ్మ, హాసీనా, రెహానా, గంగు, ఎల్లన్న, వాణి శ్రీ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రతి నిరుపేద యాదవ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటాం

### యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

మల్లాపూర్ ,ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలో ప్రమాదవసాత్తు మరణించిన ప్రతి నిరుపేద యాదవ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి యాదవులందరం అండగా ఉంటామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాధం నాగరాజు యాదవ్ ఇటీవల ప్రమాదవసాత్తు కరెంట్ షాక్ తో మరణించగా గురువారం గొర్రెపల్లిలో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు యాదవ సంఘం అడహాక్ కమిటీ సభ్యులు రూ.53116/లు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్, యాదవ సంఘ సభ్యులు మాట్లాడుతూ..బాధితుని కూతురిని 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు కరీంనగర్ లోని ప్రైవేట్ పాఠశాల (ప్రైవేట్ హాస్టల్ వసతితో సహా)లో ఉచితంగా చదివించడానికి సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు



తొట్ల చిన్నయ్య, తిప్పనవేని రవి, చెరుకు సుభాష్, గుడిసె జితేందర్, మ్యాదరవేని రామాంజనేయులు, ముక్కెర లింబాద్రి, అంకం శంకర్, గుండెల నాగేష్, యాదవనేని రాజలింగం అలిశెట్టి భుచ్చి రాములు, పన్నాల హరీష్,కొత్తూరి సురేష్,గంగుల శ్రీనివాస్, అరికంటి సాగర్, చెండి గంగారాం, పంతంగి వెంకటేష్,అల్లే చంద్రయ్య,కలసాని లక్ష ్మణ్ పాల్గొన్నారు.

---

## కొమిరెడ్డి నివాసంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మెట్పల్లి పట్టణంలోని ఆయన నివాస పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య గురువారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కోట్లాది దేశ ప్రజల గొంతుక,భారతదేశ ఆశయసాధకుడు,నేటి యువతరానికి ఆదర్శవంతుడైన రాహుల్ గాంధీ ఆలోచనలు, ఆయన జీవితం భావితరానికి అనుసరణీయ మార్గమని కొనియాడారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉంటూ, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్ తేజ,ఓయూ జేఏసీ నాయకులు, పార్టీ జిల్లా ఆర్టిఏ విభాగం చైర్మన్ కాజా అజీమ్, పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్,పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి గంగారెడ్డి, చిదుగు కృష్ణ, పోల్కం శివ, విజయ్ పాటిల్, పొన్నల యల్లేష్, గొల్ల తిరుపతి, ముత్యాల రమేష్, బాబు, జావిద్, అప్సర్, శంషు, కరీం, శత్రాజీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



---

# మెట్‌పల్లి వార్త

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని కోనరావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ గురువారం భూమిపూజ చేశారు.కాగా లబ్ధిదారుల గృహ నిర్మాణంలో భాగంగా స్థానిక వడ్డెర, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో భూమి పూజ నిర్వహించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణా ప్రతాప్,నాయకులు మారు గంగారెడ్డి,మిట్టపల్లి భూమేష్, ఇంద్రాల రవి,జక్కని పరంధాం,రాజా గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కోసం చర్యలు

◆ మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత పై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. పట్టణంలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా,ప్రభుత్వ కార్యాల యాలు,ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడలపై స్వచ్ఛత గూర్చి వాల్ పెయింటింగ్ చేయటాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ మోహన్ పరిశీలించారు.ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..స్వచ్ఛత, పచ్చదనం,సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధము,తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త వంటి అంశాలపై అవగాహన కల్పించేలా ప్రహరీ గోడలపై రాయడం జరుగుతుందని పేర్కొన్నారు.వీటిని ప్రజలు అవగాహన చేసుకుని ఆచరించాలని,మార్పు అభివృద్ధికి మలుపు ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ప్రతీ పని పట్టణం పురోగతికి దోహదపడుతుందని ఆయన పునరుద్ఘాటించారు.ఈకార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్షి ్మ,ఏఈ తిరుపతి,దిలీప్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,టీఎంసీ సోమిడీ శివ, ముజీబ్,ఎండి నిజాం,అశోక్ నరేష్,నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

◆ నంబర్ ప్లేట్ లేని ౹౹6 ద్విచక్రవాహనాలకు జరిమానా

◆ మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటిస్తూ, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలు వాహనంలో అందుబాటులో ఉంచాలని మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలో గురువారం నంబర్ ప్లేట్ లేని 116 ద్విచక్ర వాహనదారులను గుర్తించి జరిమానా విధించినట్లు సి.ఐ తెలి పారు.పట్టణంలోని బస్ డిపో ఎదురుగా, పాత బస్టాండ్,పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రత్యేక వాహన తనికీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో మెట్‌పల్లి,మల్లాపూర్ ఎస్.ఐ లు కిరణ్ కుమార్, రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ అధికారులకు సూచించారు .గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ బి గితే మహేష్ నిర్వహించారు .ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలి అని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని,రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంచాలని అన్నారు .ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలనీ అధికారులను ఆదేశించారు. నిందితులపై నాన్ బెయిలబుల్ వారెంట్లు పకడ్బందీగా జారీ చేయాలి ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి



సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుంది అన్నారు.జిల్లా వ్యాప్తంగా ముమ్మర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలుజిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తరుపున ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి శుక్రవారం రోజున సాయంత్రం 06 గంటల నుండి 08 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుదని అన్నారు . మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు జరిమనలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో సి.ఐ లు కృష్ణ,మొగిలి, శ్రీనివాస్,వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అబ్కారి శాఖ ఇంచార్జ్ సి ఐ ప్రణీత్ గౌడ్ పేర్కొన్నారు.మండల కేంద్రములో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు వాటి నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వల్ల జీవితాలు నాశనం అవుతాయని విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని కోరారు.అంతే కాకుండా మత్తుకు అలవాటు పడిన వారిని విద్యార్థులు మార్చే ప్రయత్నం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ శైలజ,విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమలత, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ణి,దివ్య, విజయ,సుమతి,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి కుంటయ్య చేసిన ఫిర్యాదు పోలీస్ పట్టించుకోలేదనే ఆరోపణలు అవాస్తవం.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండలంలో అంకుషాపూర్ గ్రామనికి చెందిన మాజీ ఎంపిటిసి కరికవేణీ కుంటయ్య ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో పోలీసులు పట్టించుకోలేదనే అసత్య ప్రచారం జరుగుతుంది అని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం తేదీ: 25.08.2023, కరికవేణీ కుంటయ్య తనకు లేని భూమి రిజిస్ట్రేషన్ చేసాడు అని మల్యాల నాగరాజు పై తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా తంగళ్లపల్లి పోలీస్ వెంటనే స్పందించి మల్యాల నాగరాజు పై ద్పి.వ్ని.278/2023 గ్బీ 420, 384 ప్రా/ 511, 506 ।శిది కింద కేసు నమోదు చేశారు. అనంతరం తగిన సాక్ష్యాధారాలను సేకరించి, దర్యాప్తు పూర్తి చేసి,న్యాయస్థానంలో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.తేదీ: 12122024 రోజున మరో భూమి విషయంలో కరికవేణీ కుంటయ్య తనను మోసం చేసాడు అని గంగా కిష్ట రెడ్డి తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా తంగళ్లపల్లి పోలీస్ ద్పి.వ్ని.427/2024 కింద కేసు నమోదు చేసి,దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో చార్జి షీట్ ఫైల్ చేయడం జరిగినది.ఈ నేపథ్యంలో పోలీసులపై తప్పుడు ఆరోపణలు,వదంతులు ప్రచారం చేస్తున్నారని అవి వాస్తవాలని పోలీసులు న్యాయబద్ధంగా,నిష్పక్షపాతంగా స్పందించి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.పోలీస్ వారు భూమి సంబంధిత అంశాలు,సివిల్ వివాదాల్లో ఎటువంటి జోక్యం చేసుకోలేదు.చట్టపరిధిలో విచారించారు అని తెలిపారు.భూమి అంశాలు,సివిల్ వివాదాల్లో ప్రజలు న్యాయస్థానంలో పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి జీవన జ్యోతి పేర్కొన్నారు.మండలములోని పొత్తూరు గ్రామములో గురువారం ఇంటింటా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున కాలనీ వాసులు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఇంటింట జ్వర సర్వే చేసి కమ్యూనిటీ హాల్ లోక్యాంపు ఏర్పాటు చేశారు.39 మందిని పరీక్షి ంచి మందులు పంపిణీ చేశారు.శరీరములో నలతగా ఉన్న 5 గురి రక్త నమూనాలు సేకరించారు.చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహ్నిచి మందులు అందించారు.ఈ కార్యక్రమంలో పెద్దలింగపూర్ డాక్టర్ ప్రేమ్, కార్యదర్శి శ్రీనివాస్,హెచ్ ఈ వో వెంకట రమణ ప్రసాద్,పి హెచ్ ఎన్ తార,సూపర్ వైజర్లు జవహర్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రతిపక్ష నేత జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట వార్త



పార్లమెంట్ సభ్యులు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నాయకులు గురు వారం ఘనంగా నిర్వహించారు.అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రములోని బస్ స్టాండ్ ఆవరణలో కేకు కట్ చేశారు.అనంతరం పండ్లు పంపిణి చేశారు. రాబోయే రోజుల్లో కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుల వెంకట్, మహేందర్ రెడ్డి, బడుగు లింగం, నరేందర్ రెడ్డి,మాధవరెడ్డి, మామిడి సంజీవ్,రజనీకాంత్,అమరేందర్ రెడ్డి,నో ంష్,వెంకటేశం,రామస్వామి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి కృషి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని రెండు గ్రామాలలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ ఫారూక్ తెలిపారు.రహీంఖాన్ పేట 48, దాచారం 47 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ ఐ సంతోష్ కుమార్, శశికుమార్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకను వీర్నపల్లి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం అమరవీరుల స్తూపం వద్ద గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కే క్ కట్ చేసి అధినేత రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,ఏ ఎం సి వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్,ఏ ఎం సి డైరెక్టర్ చంద్రమోళి, మదన్ నాయక్, మంజుల కాంతయ్య,పని నర్సింగం, భూక్య సంతోష్ నాయక్, హరిలాల్, జలందర్, దార్ల తిరుపతి,రమేష్ నాయక్, పని శివరామకృష్ణ, లచ్చిరాం,జోగుల కార్తీక్, భూక్య సంతోష్ నాయక్, మండేపల్లి రవి, గుమ్మడి రాజేశం, గుగులోత్ లింగమూర్తి మండల యూత్ అధ్యక్షులు బొంగు తిరుపతి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ అధ్యక్షతన గంభీరావుపేట మండల కేంద్రంలో రైతు భరోసా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పార్టీ ఏర్పాటు మొదలు నుండికాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుండి మొదలుకొని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు తోపాటు మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు రైతు భరోసా విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . గురువారం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ జూడో యాత్రలో భాగంగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకొని సమస్యలపై పోరాటం చేస్తున్నాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి రాహుల్ గాంధీ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్ , గడ్డం నరసయ్య, దేవయ్య, చందన నాయకులు తదితరులు పాల్గొన్నారు



# దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికే ఉంది

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికి చెందిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకే దేశ భద్రత విషయంలో జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ నుండి మొదలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారి రాజీ పడలేదని స్పష్టం చేశారు. కానీ ఇటీవల కేంద్రంలోని బిజెపి ప్రధాన భాగస్వామ్య ఎన్డిఏ ప్రభుత్వం పాకిస్తాన్ యుద్ధం విషయంలో అవలంబించిన ధోరణి



యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ తో యుద్ధానికి సన్నద్ధం అయ్యే ముందు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారని, కానీ యుద్ధం విరమించే ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు అన్ని రాజకీయ పక్షాలు కేంద్రానికి ఇట్టి విషయంలో సంపూర్ణ మద్దతు ఇచ్చినప్పటికీ, ప్రధాని నరేంద్ర మోడీ అవలంబించిన వైఖరి ప్రజలను విస్మయానికి గురి చేసిందన్నారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన జూడో యాత్ర తో ఆయన పరిణితి చెందిన విధానం, నిబద్ధత, అంకుటిత దీక్ష, సత్తా దేశ ప్రజలందరూ గమనించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, దన్నాయక్ దామోదర్ రావు, కుమార్ కిషోర్, పన్నాల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

**గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**




ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగా హన కలిగి ఉండాలని గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డి అన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం ద్వారా వారు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారనే అనే ఉద్దేశ్యంతో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీలోని రెయిన్‌బో ఉన్నతపాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండే పిల్లలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం ద్వారా వారు చిన్నప్పుడు నేర్చుకున్న ట్రాఫిక్ నియమాలు, వారి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు పాటించే విధంగా వారికీ భవిష్యత్తులో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు నిర్వర్తించే ట్రాఫిక్ విధులను విద్యార్థులకు వివరించడమే కాకుండా, వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను నిర్వహించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్లకలిగే నష్టాలు, రోడ్‌సేఫ్టీ వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈకార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించి సురక్షితంగా గమ్యస్థానాల చేరడం, వాహనదారుల భద్రత రక్షణ పోలీస్ బాధ్యతగా ప్రమాద రహిత ప్రాంతంగా మార్చడం కోసమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి వారికి విద్యార్థుల చేత గులాబీ పువ్వులు అందచేసి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, రెయిన్‌బోస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# అఖిల భారత సమ్మె విజయవంతం చేయండి

**సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



దేశ వ్యాప్తంగా జూలై 9న జరగబోయే అఖిల భారత సమ్మె విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, ఎఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు జి రాములు, టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఏడుకొండలు మాట్లాడారు. దేశవ్యాప్తంగా జూలై 9న జరగబోయే సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల రక్షణ, కనీస వేతనం రూ.26 వేల కు పెంపు, ఉద్యోగ భద్రత, ఉపాధి హక్కుల సాధనకై, దేశ రక్షణకై, సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సార్వత్రిక దేశవ్యాప్త సమ్మె జరుగనుందని తెలిపారు. సమ్మె విజయవంతం కోసం సమావేశంలో పలు నిర్ణయాలు చేశారు. ఈ నెల 23 నుంచి 30 వరకు అన్ని డివిజన్లో ప్రెస్ మీట్‌లు నిర్వహించాలని, అలాగే జూలై 1 నుండి 7 వరకు అన్ని డివిజన్లో గేట్ మీటింగ్‌లు, విస్తృత ప్రచారం, సమ్మె నోటీసులు అన్ని డిపార్ట్మెంట్లు, విభాగాలో ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నారాయణ, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, జిల్లా నాయకులు ఐ.రాజేశం, టిఎన్‌టియుసి నాయకులు దామోదర్ రెడ్డి, రాజనర్సు, హెచ్ఎంఎస్ నాయకులు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ కిట్లు అందజేత

**జూలపల్లి, ప్రభాతవార్త:**



తేదీ 19,20,21 న బసంత్ నగర్ లో జరిగే పరికిపండ్ల నరహరి ఐఏఎస్ తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ జ్ఞాపకార్థంగా 4 ఉమ్మడి జిల్లాల స్థాయి ఆహ్వానిత వాలీబాల్ టోర్నమెంట్ కు గాను హైదరాబాద్ కు చెందిన ప్రముఖ టెక్నాన్ ఐటీ సొల్యూషన్ కంపెనీ మేనేజర్ సతీష్ కుమార్ జూలపల్లి టీమ్ కు వాలీబాల్ కిట్లు అందజేయడం జరిగింది. వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన వారికి జూలపల్లి వాలీబాల్ క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ రామాలయానికి ఒక లక్ష విరాళం ఇచ్చిన రామంచ అనిల్

**ఓదెల ప్రభాతవార్త:** ఓదెల మండల కేంద్రంలోని శ్రీ రామాలయానికి కీర్తిశేషులైన తన తల్లి రామంచ రాజమ్మ జ్ఞాపకార్థంగా ఒక లక్ష విరాళం అందజేసిన రామంచ అనిల్ ఈ సందర్భంగా రామంచ అనిల్ మాట్లాడుతూ శ్రీ రామాలయాన్ని నూతనంగా ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన చిరుతల రామాయణం భక్త మండలి అలాగే హనుమాన్ భక్తులు రామాలయ నిర్మాణం కోసం అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయగా రామాలయ నిర్మాణానికి మా తల్లి జ్ఞాపకార్థంగా ఒక లక్ష రూపాయల విరాళం అందజేశామని అనిల్ తెలిపారు రామాలయ నిర్మాణానికి లక్ష విరాళం ఇచ్చిన దాత రామంచ అనిల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం అభివృద్ధి కమిటీ సభ్యులు బోడకుంట రామచంద్రం మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ఈనాటి వరకు 10 లక్షల నగదుగా విరాళాలు అందాయని విరాళాలు ఇచ్చిన దాతలకు ఆలయ అభివృద్ధి కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# జూలై 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



కేంద్రంలోని బీజేపీప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్త అన్ని జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వివిధ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. రామగుండం ఎన్టీపీసీ టౌన్ షిప్‌లోని ఐఎన్‌టియుసి యూనియన్ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం 4 లేబరు కోడ్‌లుగా మార్చి, కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందన్నారు. భారత రాజ్యాంగం సంఘటిత, అసంఘటిత కార్మికులకు, యూనియన్లకు కల్పించిన ప్రాథమిక హక్కులకు ఈ లేబరు కోడ్‌ల వల్ల ప్రమాదం వాటిల్లే ముప్పుందన్నారు. వెంటనే కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సీలింగ్ ఎత్తివేయాలని, కనీస పెన్షన్ 9వేల రూపాయలు నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూన్ 23న ఎన్టీపీసీ యాజమాన్యానికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరుగుతుందని, జూలై 9న జరిగే సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఐఎన్‌టియుసి బాబర్ సలీంపాష, సిఐటియు నాంసాని శంకర్, ఐఎఫ్‌టియు చిలుక శంకర్, ఎఐటియుసి ఆర్.లక్ష్మణ్, టియుసిఐ జి నాగభూషణం, నాయకులు భూమల చందర్, గీట్ల లక్ష్మారెడ్డి, ఈ భూమయ్య, ఆర్ రాజమల్లయ్య, డి సత్యం, శ్రీనివాస్, చింతల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే హాజరై కేక్ కట్‌చేసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కొలిపాక సుజాత, సుతారి లక్ష్మణ్‌బాబు ఎండి.ముస్తాఫా, బెంద్రం రాజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలం మాజీ అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ బావి భారతప్రధాని రాహుల్ గాంధీ అని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తుందని రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, నాయకులు జిన్నా రామచంద్రారెడ్డి, మాదాసి సతీష్, బంగారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడ్ గ్రామం స్టేజి దగ్గర వర్షాలు పడినప్పుడు వరద నీళ్లు పాపులకు ఇండ్లకు వచ్చి చేరి ఇబ్బందులు పడుతున్నందున స్థానిక నాయకులు డా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం కోసం 20 లక్షలు సుడా నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి గురువారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించ డానికే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమదృష్టితో చూస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ముంపు వల్ల ఇబ్బందులు పడుతున్నామని సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించినందుకు సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర హరీష్ గౌడ్, మాజీ సర్పంచ్ గాజుల అంజయ్య,మాజీ ఉపసర్పంచ్ సుంకిసాల సంపత్ రావు,జగ్గని కనకయ్య,బుర్ర గంగయ్య, గాజుల క్రాంతి,గాదె శివరామ్,బెజ్జంకి శేఖర్,అనుముల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## సుడా నిదులతో గ్రామాలకు మహర్దశ

### గుండ్లపల్లి క్రాస్ రోడ్డులో వెలుగులు వీధిదీపాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్ ప్రభాత వార్త:



గన్నేరువరం మండలం గుండ్లపల్లి క్రాస్ రోడ్డులో సుడా నిధుల 35లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వీధిదీపాలను సుడా చైర్మన్ తో కలిసి మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సుడా పరిధిలోని గ్రామాలకు మహర్దశ పట్టనున్నదన్నారు. సుడా నిదులతో మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నారంటూ సుడా చైర్మన్ ను ఆయన కొనియాడారు.శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సుడా పరిధిలోని గ్రామాలకు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులు నిధులు కేటాయించామని, ఇక ముందుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి పాటుపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, బే తి రాజేందర్ రెడ్డి, వంగల సత్తిరెడ్డి, ముల్కల మల్లేశం, తమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి

శంకరపట్నం, ప్రభాతవార్త:



చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు చట్టాన్ని గౌరవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. గంజాయి, గుడుంబా, గుట్కా వంటి నిషేధిత పదార్థాల అమ్మకం, రవాణా, వినియోగం పేకాట వంటి జూదా లు, మద్యం తాగి వాహనాలు నడపడం చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అన్నారు. మండల ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## రూ. 3 లక్షల ఎల్ వో సి చెక్కు అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన అంతగిరి శేఖర్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకునేంత కుటుంబం ఆర్థిక స్తోమత లేకపోవడంతో దీంతో గ్రామ కాంగ్రెస్ నేతలు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి ఈ విషయమై తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.3 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. పేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు బాధిత కుటుంబ సభ్యులు, లక్ష్మీపూర్ గ్రామ కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం మానకొండూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మండల కాంగ్రెస్ నేతలు కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ... దేశ ప్రజల ఐక్యత కోసం రాహుల్ గాంధీ జూడో యాత్ర ద్వారా కృషి చేశారన్నారు. యాత్రల్లో ఇచ్చిన హామీ మేరకు జనగణలో కుల గణన చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కులగననకు ఆమోదం తెలిపేలా రాహుల్ గాంధీ కృషి చేశారని కొనియాడారు. దేశ ప్రజలకు రాహుల్ గాంధీ సేవలు ఎంతో అవసరమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రజలకు రక్షణ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మండల మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్ , ఎనగంటి శ్రీకాంత్, ఎడ్ల శ్రీధర్, బాబు రావు, కనకం కుమార్, ప్రేమ్ కుమార్, జీడి శ్యాంసుందర్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి మాజీ ఎంపిటిసి ఉప్పుగల మల్లారెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ ముందు వాహనాల రద్దీ

### -రోడ్డుకు అతి సమీపంలోనే వైన్ దుకాణాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ పరిధిలో ఇటీవల నూతనంగా వెలిసిన కరీంనగర్ కు వెళ్లే దారిలో ఉన్న వైన్ షాప్ ముందు నిత్యం వాహనాల రద్దీ తో ప్రమాదాలు పొంచి ఉన్నట్లు వాహనదారులు అంటున్నారు. షాప్ ముందు స్థలం తక్కువగా ఉండటం వలన పార్కింగ్ రోడ్డు మీద వరకు వస్తుంది. సాయంత్రం సమయం అయ్యిందంటే మాత్రం ఈ వైన్ షాప్ ముందు ఉండే వాహనాలు రోడ్డు మీదనే గంటల పాటు పార్కింగ్ చెయ్యడం వలన అటు నుండి, ఇటు నుండి వచ్చే వాహనదారులు జంకుతున్నారు. వాహనాల రద్దీ నియంత్రణ కోసం వైన్ షాప్ యాజమాన్యం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోక పోవడం వలన ప్రమాదాలకు ఈ స్థలం అడ్డాగా మారనుంది అని పలువురు ఆరోపిస్తున్నారు. వైన్ షాప్ ముందు వాహనాల రద్దీ లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. సాయంత్రం సమయంలో ఎక్కువ గా జామ్ అయ్యే ట్రాఫిక్ ను కూడా క్లియర్ చెయ్యాలని ప్రజలు, అన్ని రకాల వాహనదారులు కోరుతున్నారు.

## అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన జిల్లా అధికారులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేను జిల్లా అధికారులు, తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీఆర్డిఓ శ్రీధర్,డిడబ్ల్యుఓ సరస్వతి,డివైఎస్ఓ శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్,జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది,మెప్మా పీడీ వేణుమాధవ్,ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు,హౌసింగ్ పిడి గంగాధర్ తదితరులు అడిషనల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఈ నెల 24 న జూనియర్ ఫుట్ బాల్ జట్టు ఎంపికకు పోటీలు

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ జట్టు ఎంపికకు అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 24న పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫుట్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.గణపతి తెలిపారు. అంతర్గాం మండలం టి.టి. ఎస్ మైదానంలో జరిగే ఎంపిక పోటీలకు క్రీడాకారులు ఆధార్ కార్డు,వయసు ధృవీకరణ పత్రం, 4 పాస్ పోర్టు సైజు పోటీలు, ఫుట్బాల్ కిట్ తో హాజరు కావాలని సుచించారు. ఇక్కడ ఎంపిక చేసే ఉమ్మడి జిల్లా జట్టు ఈనెల 28 నుంచి నిజామాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. 1జనవరి 2010 నుండి 31డిసెంబర్2011 మధ్య పుట్టిన వారే అర్హులనీ ఇతర వివరాలకు 9908839896, 9550903088 నంబర్ లకు సంప్రదించాలని సీనియర్ క్రీడాకారులు హరీష్,సునీల్, అనీష్ సూచించారు .

## భవితలో అడ్మిషన్

తిమ్మాపూర్,ప్రభాతవార్త:

తిమ్మాపూర్ మండలం ఎల్ యం డీ లో గల భవిత కేంద్రాన్ని గురువారం జిల్లా సెక్టోరియల్ అధికారి భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది కి సలహాలు సూచనలు



చేశారు. కొత్తగా పాఠశాల లో చేరిన దివ్యాంగ విద్యార్థులను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో యం ఈ ఓ శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు జ్యోతి ఐ. ఈ. ఆర్. పి లు ఆర్ గణేష్ పద్మా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని శాలువాతో సన్మానించిన టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు

శంకరపట్నం, ప్రభాతవార్త:

శంకరపట్నం మండలం నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై కట్కూరు శేఖర్ రెడ్డిని గురువారం టి యు డబ్ల్యు జే (ఐ జే యు) సంఘం మండల అధ్యక్షుడు,సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సభ్యుడు గాజుల స్వామి గౌరవ అధ్యక్షుడు బుర్ర రాజు, ప్రధాన కార్యదర్శి మాతంగి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు సదానందం, గొట్టె అర్జున్, బుర్ర సత్యనారాయణ సలహాదారు భూమయ్య, ప్రచార కార్యదర్శి పిన్ రెడ్డి తిరుపతిరెడ్డి, మ్యాకల సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసిన ప్రణవ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఇళ్లకు ముగ్గు పోసి ఇళ్ల పట్టాలు అందజేయడం పట్ల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, వారి కళ్లలో ఆనందం వెల్లివిరిస్తుందని, వారు ఇంత కాలంగా ఎదురుచూసిన కలలు నిజమవ్వడం పట్ల సంతోషిస్తున్నారని కమలాపూర్ మండల కేంద్రంలోని కాసింపల్లిలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ముగ్గు పోసి, కొబ్బరి కాయ కొట్టి, ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎలక్షన్ క్యాంపెనింగ్ ఇక్కడికి వచ్చినప్పుడు గుడిసెల్లో నివసిస్తున్న వారిని చూసానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో ఇళ్లు మంజూరు చేశామని, మరో విడతలో మరిన్ని ఇళ్లు మంజూరు చేపిస్తామని తెలిపారు. మండలానికి కూత వేటు దూరంలో ఉన్న అప్పుడు మంత్రిగా, ఎమ్మెల్సీగా ఉండి ఎవరు ఏం చేయలేకపోయారని, కనీసం ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని, ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు ఇస్తున్నామని అన్నారు. అనంతరం దేశరాజ్ పల్లి గ్రామంలోని 150 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రణవ్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణం ఎలా జరుగుతుంది, డబ్బులు సకాలంలో పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.



-- కాంగ్రెస్ పార్టీలో చేరిక...

కమలాపూర్ మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ప్రణవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు చూసి, ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ ఝాన్సీ, డైరెక్టర్లు, కమలాపూర్ మండల నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

## అక్రమ కల్వర్టు పూడ్చివేతపై గ్రామస్తుల ఆందోళన

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం జూజునూరు గ్రామంలో మర్రిపల్లి గూడెం నుండి జూజునూరుకు వెళ్లే ఆర్ అండ్ బి దారిలో డ్రైనేజీ కాలువ నీరు వెళ్లడం కోసం ఏర్పాటు చేసిన కల్వర్టు ఉంది. అయితే ఓ వ్యక్తి అక్రమంగా ఆ కల్వర్టును మట్టితో పూడ్చివేయడంతో నీరు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా వర్షాకాలంలో గ్రామంలోని ఇళ్లలోకి నీరు చేరే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి అక్రమంగా కల్వర్టును పూడ్చి వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తమ ఇళ్లలోకి నీరు చేరకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

-- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని, అధిక ఫీసులు వసూలు చేస్తున్న ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక వసతుల కల్పించాలని, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సమీక్ష నిర్వహించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయకపోతే మంత్రులను అడ్డుకుంటామని, విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డు, ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంకెప్పుడు ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మోరే జగదీష్, దేగాధిష్, శ్రీకాంత్, రమేష్, బన్నీ, మణి, భారత్, గణేష్, సందీప్ పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ పాఠశాలలో పుస్తకాలు, దుస్తుల పంపిణీ

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరంహరిజనవాడలోని అంగన్‌వాడీ సెంటర్ లో ప్రభుత్వం అందిస్తున్న దుస్తులను బాలబాలికలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ మల్లిక్, విష్ణు దాసు, వంశీధర్ రావు, శనిగరపు రమేష్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు యోగభ్యాస శిక్షణ, వైద్య శిబిరం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



ఆయుష్ కమిషనర్, రీజినల్ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ ప్రమీలాదేవి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ వారి ఆదేశాను సారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ మైనారిటి రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల బాలికలకు యోగాసానాల పై అవగాహన, యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా పాఠశాలలోని విద్యార్థులకు ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించి, పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ టి. రవీందర్ రావు, డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్ డి. సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ. మోహన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నదియా ఫార్నాజ్, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, యోగ ఇన్స్ట్రక్టర్స్ దేవునూరి శ్రీనివాస్, సత్యసాయిలత, రమ, ఏఎన్ఎం సరళ, రమ, కళ, ఆశా కార్య కర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని చల్లూరు గ్రామంలో లోక్ సభ ప్రతిపక్ష నేత, ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ 53 వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశములో భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్రలు దేశ ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, ఆలయ ధర్మకర్త మధుకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు సునీల్, సతీష్, రషీద్, పంజాల సతీష్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సోహెల్, చొక్కారావు, ఒరెం శ్రీనివాస్, సంపత్ రెడ్డి, సీనియర్ నేత మధుసూదన్, నాయకులు మ్యాడగోని శ్రీనివాస్, ఎల్కపెల్లి లక్ష్మణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడని అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, దేశ ప్రజల మన్ననలు పొందుతూ రానున్న రోజుల్లో ప్రధానమంత్రి కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.



## మహిళ నైట్ వాచ్‌మెన్ దరఖాస్తులకు ఆహ్వానం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

కేజీబివి జమ్మికుంట పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు గాను మహిళా నైట్ వాచ్ ఉమెన్ లకు దరఖాస్తులు కోరబడుతున్నాయని జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. అప్లై చేయుటకు 10వ తరగతి ఉత్తీర్ణులు, వయోపరిమితి 40 సంవత్సరాలు లోపు, జమ్మికుంట మండల పరిధిలో వాస్తవ్యులు అయి ఉండవలెనని తెలిపారు. ఎక్కడైనా సెక్యూరిటి ట్రైనింగ్ తీసుకొని ఉంటే అదనంగా ప్రాధాన్యత ఇవ్వబడునని, దరఖాస్తు చేసుకునే వారు ఈనెల 21 లోపు తగిన వివరాలతో ఎంఈఓ జమ్మికుంట కార్యాలయం నందు అప్లికేషన్ అందజేయాలని తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణపై సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డయేరియా నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 5 సంవత్సరాలలోపు పిల్లలకు డయేరియా నియంత్రణ పై తీసుకునే చర్యల గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు చిన్నప్పటి నుంచి వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కుని ఉండటం నువ్వంటే అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డయేరియా నియం త్రణ పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. ప్రతి శుక్రవారం గ్రామంలో 30 ఇండ్లు తిరిగి పూర్తి స్థాయిలో డ్రై డే పాటించేలా చూడాలని, గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు బయట మందులు, పరీక్షలు రాయడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. రామగుండం ప్రాంతంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత సమర్థవంతంగా వైద్య సేవలు అందించాలని అన్నారు. క్రిటికల్ కేసులను గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని అన్నారు. వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధికంగా కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## మినీ జెసిబి మిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.30 లక్షలతో 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల ద్వారా కొనుగోలు చేసిన మినీ జెసిబి చైన్ మిషన్‌ను కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. రామగుండం కార్పొరేషన్‌లో మరింత సమర్థవంతంగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, ఈ యంత్రాన్ని ప్రధానంగా ఓపెన్ డ్రైన్ల శుభ్రత, నగరంలో ఎడతెరిపి లేని పారిశుద్ధ్య నిర్వహణకు వినియోగించనున్నారని తెలిపారు. అనంతరం మున్సిపల్ అధికారులతో సమావేశమై నగరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నగర పాలక సంస్థ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**జూలపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు జూలపల్లి మండల కేంద్రంలో గురువారం జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జూలపల్లి బస్టాండ్ ఆవరణలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు పాల్గొని వారు మాట్లాడుతూ బావి భారత కాబోయే ప్రధాని పేదల సంక్షేమం కోసం కృషి చేసే నాయకులు భారతదేశ జోడు యాత్ర ద్వారా ప్రతి పల్లె పల్లె తిరుగుతూ పేదల బాధలు తెలుసుకున్న నాయకులు రాహుల్ గాంధీ అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చినారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజల సంక్షేమం కొరకే అని కొనియాడారు. రాహుల్ గాంధీ కి జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోశాలు, సీనియర్ నాయకులు అమరగాని లింగయ్య గౌడ్, చిదురి శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు పకీర్ మహ్మద్, జూలపల్లి మార్కెట్ కమిటీ వ్యవసాయ డైరెక్టర్లు కందుకూరు అంజయ్య, కొంద్ర సంతోష్, కోరికంటి మల్లయ్య, మంద రమేష్, ఎండి గౌస్ పాషా, ముమ్మాడి రవి, కొట్టే సంజీవ్, వేల్పుల లింగయ్య, ఆవుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ కళాశాల పెద్దపెల్లి ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం గురువారం ముగిసింది. ఎంబీఏ మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ పై, ఇంటర్వ్యూ స్కిల్స్ పై ఉచితంగా ట్రైనింగ్ నిర్వహించి వారిని ఉద్యోగ అవకాశాలు పొందడం కొరకు సంసిద్ధం చేస్తూ ఈనెల 30 తారీఖున మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ వారిచే ఉచిత మెగా జాబ్ మేళా నిర్వహించి ట్రైనింగ్ పొందిన విద్యార్థులు, ఇతర విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దృఢ సంకల్పంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ట్రైనింగ్ ప్రోగ్రాంలో శిక్షణ పొందని విద్యార్థులకు చివరి రోజు సందర్భంగా ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. కార్యక్రమానికి ట్రైనర్ తిరుపతి, మొబిలైజర్‌గా శివ, ప్లేస్మెంట్ ఆఫీసర్‌గా పార్వతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్, ట్రైనింగ్ ఎంప్లాయిస్మెంట్ ఆఫీసర్ రాజిరెడ్డి, విభాగాధిపతి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ అంబిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని రక్షించడం భవిష్యత్ తరాలకు ఆశాజ్యోతి

### బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



ప్రకృతిని రక్షించడమే భవిష్యత్ తరాలకు ఆశాజ్యోతి బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. భారతదేశ అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తున్న వికసిత్ భారత్ అమృత్ కాల్‌ను ముందుకు తీసుకెళ్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాలనను పురస్కరించుకొని, దేశవ్యాప్తంగా జరుగుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో భాగంగా లక్ష్మీనగర్ మండలంలోని అడ్డగుంటపల్లి పరిధిలో లక్ష్మీనగర్ మండల పర్యావరణ పరిరక్షణ సమితి కన్వీనర్ సిలారపు కళ్యాణ్ నాయకత్వంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం అనేది అమ్మ పట్ల ప్రేమను, ప్రకృతి పట్ల బాధ్యతను వ్యక్తపరచే ఒక అద్భుతమైన ఆలోచన అన్నారు. ప్రతి ఒక్కరు తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటడం ద్వారా తల్లిని గౌరవించడమే కాకుండా భూమిని కాపాడే గొప్ప బాధ్యతను నిర్వర్తించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ముస్కుల భాస్కర్‌రెడ్డి, కోడూరి రమేష్, పిడుగు కృష్ణ, లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, వాసవి క్లబ్ నిర్వాహకులు రమేష్, కుక్కడపు మురళీ, విష్ణువర్ధన్ రెడ్డి, అందే రాజ్‌కుమార్, దాసరి సుమలత, జక్కుల ఐలయ్య, గజ్జెల భాస్కర్, మాదరబోయిన రాకేష్ ,దండు సాయిపవన్, కూర్మ అరుంధతి, జక్కన బాలు, గుంపుల వంశీ, గంధం అజయ్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టుబానిసలుగా కార్మికులను మారుస్తున్న కేంద్రం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారుల లాభాల కోసం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని సిఐటియు జిల్లా సోషల్ మీడియా బాధ్యులు ఎన్.బిక్షపతి, మెండే శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి సిఐటియు జిల్లా కార్యాలయంలో సోషల్ మీడియా నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా సోషల్ మీడియా బాధ్యులు ఎన్.బిక్షపతి, మెండే శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ లేబర్ కోడ్ల రద్దుతోపాటు ఇతర డిమాండ్ల సాధనకై జ్యులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం సోషల్ మీడియా ద్వారా ప్రచారం విస్తృతంగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు సోషల్ మీడియాపై అవగాహన కల్పిస్తూ వారికి పోస్టర్స్ తయారు చేయడం పోస్ట్ చేయడం లాంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, జి.జ్యోతి, అంజయ్య, నాయకులు సాగర్, వెంకటస్వామి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ

### జిల్లాకలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :**



ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలో అధికారికంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జూన్ 21న ఉదయం7.30 గంటలకు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో కూనారం రోడ్డు లోని ఆర్‌కే గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లాలోని యువత, మహిళలు, ఉద్యోగులు, కళాకారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చొప్పదండి వార్త

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈసందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ అత్యున్నత పదవి చేపట్టాలని వారి నాయకత్వంలో భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజాన పురం చందు,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూం రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ ఎంపీపీ ఒళ్లల కృష్ణాహరి,మార్కెట్ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,ముద్దం తిరుపతి గౌడ్,ఆత్మ చైర్మెన్



గుర్రం రాజేందర్ రెడ్డి,గుర్రం రమేష్, కడారి శంకర్, మునిగాల సుధాకర్,తొడేటి డేవిడ్, మావురపు రాములు, దుస కైలాసపతి,హన్మంతు రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్,పతిపాక నరేష్,జక్కుల అనిల్, చుప్ప శ్రీనివాస్,చిలుక సంజీవ్, గుంటి స్వరూప,గ్రామ శాఖ అధ్యక్షులు,సత్తు శ్రీనివాస్,గన్ను సంజీవరెడ్డి,రవీందర్ రెడ్డి, పాలురి ప్రసాద్,కొట్టే చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, ఎలుగు రాజేందర్,కలెపెల్లి అజయ్ బాబు,బండారి రాజేష్,చాంద్ పాషా, మహమ్మద్ రజాక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రామడుగు ప్రభాతవార్త,

రామడుగు మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ స్థానిక ఎలక్షన్లో అందరూ కలిసి పార్టీనీ బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ ప్రజా ప్రభుత్వం లో రైతు భరోసా కింద తొమ్మిది వేల కోట్ల రూపాయలను ఏకధాటిగా విడుదల చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు




ఎనుమూల రేవంత్ రెడ్డి కి చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంకి కృతజ్ఞత తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో.బొమ్మరవేణ.తిరుపతి.వ్యవసాయ మార్కెట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం మాజీ సర్పంచ్ కాడే శంకర్ శ్రీనివాస్ గౌడ్ బాల గౌడ్ కర్ణ శీను ఆసిఫ్ లక్ష్మణ్ బాపు రాజ్ మహేష్ భువన్ భరత్ శ్రీనివాస్ బాబు స్వామి వీరయ్య రవీందర్ రామ్ రెడ్డి మధు వేణు హనుమంతు కనకయ్య పోచయ్య సత్యం మనీష్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ రైతులు,ప్రజలు,మండల నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

గంగాధర,ప్రభాత వార్త..



ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ జన్మ దిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గంగాధర మండలం మధురనగర్ చౌరస్తా లో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ పేరు రాసి ఉన్న కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ రాహుల్ గాంధీని భావి భారత ప్రధానమంత్రిని కొనియాడారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయపతాకం ఎగురవేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, జాగీరపు శ్రీనివాస్ రెడ్డి,దుబ్బాసి బుచ్చన్న,సత్తు కనుకయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,పడితపల్లి కిషన్,కొలిపాక స్వామి,వేముల అంజి,వేముల భాస్కర్,గుజ్జుల బాపురెడ్డి, కర్ర బాపురెడ్డి,కోలపురం లక్ష్మణ్,రుద్ర మల్లేశం,గరిగంటి కరుణాకర్,బెజ్జంకి కళ్యాణ్,మంత్రి మహేందర్,పానుగంటి సత్యం, గంగాధర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఆవైలబుల్ పాఠశాలగా ఎంపికైన నరేంద్ర విద్యాలయం

**గంగాధర,ప్రభాత వార్త..** గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలోని నరేంద్ర విద్యాలయం హై స్కూల్ కరీంనగర్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలగా ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం,గుజ్జుల గోపాల్ రెడ్డి తెలిపారు. 202526 విద్యా సంవత్సరానికి షెడ్యూల్ కులాల కు చెందిన విద్యార్థులు ఇదివరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 1వ తరగతిలో అడ్మిషన్ తీసుకోవడానికి నరేంద్ర విద్యాలయం పాఠశాల ఎంపిక చేసుకుంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యను అందించబడుతుందని తెలిపారు. నాన్ రెసిడెన్సీ యల్ పాఠశాలగా అనుమతులు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మండలంలో బెస్ట్ అవైలైబుల్ పాఠశాలగా ఎంపికైనందుకు మండల విద్యాధికారి ప్రభాకర్ రావు ప్రత్యేకంగా అభినందించారు.



## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**బోయినిపల్లి, ప్రభాతవార్త:** బోయినిపల్లి మండలంజర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు బోయినిపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా అధ్యక్షుడు పట్నం ప్రసాద్ ఆధ్వర్యం లో కార్యవర్గ సభ్యులు గంగాధర లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సన్మా నించారు అనంతరం ఎమ్మెల్యే నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే శాలువాలతో



సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జర్నలిస్టుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించడంతోపాటు మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించే విధంగా త్వరలోనే చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లగొండ వేణుగోపాల్, ఉపాధ్యక్షులు గడ్డం తిరుపతి , గజ్జెల శ్రీనివాస్ కార్యదర్శి అతికం రాజశేఖర్ సంయుక్త కార్యదర్శి కూస రవి , శ్రావణపల్లి గణేష్, పాల్గొన్నారు.

## మండల స్థాయిలో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని,విద్యార్థుల ఎంపిక పూర్తి

**బోయినిపల్లి, ప్రభాతవార్త:** బోయినిపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో చేరుటకై 20252026 విద్యా సంవత్సరం నకు గాను 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని,విద్యార్థుల ఎంపిక నిమిత్తం గురువారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగపూర్ లో పరీక్షలు నిర్వహించనైనది. ఇట్టి పోటి పరీక్షలకు బాలులు (07) మరియు బాలికలు (01) మొచత్తం 08 మంది హాజరు అయినారు. వీరికి పరీక్షలు నిర్వహించి జిల్లా స్థాయి పోటీ పరిక్షలకు పంపనైనది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్ మరియు వివిధ పాఠశాలల పి.ఈ.టి.లు పాల్గోనడం జిరిగింది.

## మల్యాల లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం మల్యాల లోని సోనియాగాంధీ గుడి వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేకును కత్తిరించి సంబరాలను నిర్వహించారు, కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, దారం ఆది రెడ్డి, వెలుమా లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగ రపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, దిండు ప్రవీణ్, నక్క అనిల్, లక్ష్మణ చారి, తాటిపాముల జగదీశ్వర్, నాగులపేట సంజీవ్, శ్రీ కోటి శ్రీకాంత్, వీరబత్తిని ప్రసాద్, ప్రతాప్, నల్ల తిరుపతిరెడ్డి, కటకం వినయ్, నరసింహారెడ్డి కట్కూరి ప్రశాంత్, తాళ్ల హరినాథ్, శంకర్ గౌడ్, రామగిరి మురళి, వెంకన్న, భోగరాజు, శంషుద్దీన్, సల్మాన్, కోరే రెడ్డి ,బాబు, మల్లయ్య పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు అందజేత

మల్యాల, ప్రభాతవార్త



కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని గురువారం మల్యాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులను అందజేశారు, కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్ నాయకులు కోరేపు వెంకటేష్ ,కటకం వినయ్ ,శ్రీ కోటి శ్రీకాంత్, మరాఠీ కమలాకర్ ,కొట్టే పల్లి బాబు పాల్గొన్నారు

## కొండగట్టులో భక్తుడి సెల్ ఫోన్ అప్పగింత

మల్యాల, ప్రభాతవార్త




కొండగట్టు ఆలయానికి స్వామివారి దర్శనం కోసం బుధవారం రాత్రి శనిగరం కు చెందిన మైదం శ్రీకాంత్ దంపతులు రాగా, కొండపైన వాటర్ ప్లాంట్ సమీపంలో శ్రీకాంత్ కి చెందిన ఒప్పో సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు, దీంతో భక్తుడు అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం అందించగా, వెంటనే మైక్ ద్వారా అనౌన్స్మెంట్ చేశారు, కాగా అట్టి సెల్ ఫోన్ మల్లమ్మ అనే భక్తురాలికి కనిపించడంతో వెంటనే ఆమె పోలీసులకు అప్పగించగా, భక్తుడు శ్రీకాంత్ కు అట్టి సెల్ ఫోన్ అందజేసినట్లు ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు

# ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యం

**◆ వేములవాడ రూరల్ మండల బిజెపి అధ్యక్షులు పరమేష్**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ అన్నారు, వేములవాడ మండల కేంద్రంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టి 11సంవత్సరాలో నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తూ ప్రపంచం ఆర్థిక శక్తిలో భారతదేశాన్ని నాలుగో స్థానంలో నిలిపిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని అన్నారు దేశంలో కోట్లాది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రారంభించి దేశంలోని ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు కట్టించి ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెందుతుందినీ అన్నారు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్, ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్ వంటి అనేక కార్యక్రమాలతో రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న



ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చే విధంగా పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఆది జలంధర్, నల్ల వెంకటరెడ్డి, ఆడెపు విజయ్, కళ్లెడ్ల నరేష్ లింగంపల్లి రాజు చొప్పరి కరుణాకర్ గంగుల ప్రసాద్ కుమారస్వామి బిజెపి నాయకులు గోపు ప్రవీణ్ సుంకరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారుఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ మతతత్వ బిజెపి పార్టీతో అలుపెరుగని పోరాటం చేస్తున్నారనీ,కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మండుటెండలో వానలో చలిలో 4500 కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేసి దేశంలో బిజెపి అరాచకాలు ఎండగట్టిన ఘనుడు రాహుల్ గాంధీ అని అన్నారు.రాహుల్ గాంధీ నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమినేని కర్ణాకర్ , యూత్ కాంగ్రెస్



అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్,బ్ర సెల్ అధ్యక్షులు నేదురి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ ,రాధ కృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండల నాయకులు ,గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రాజన్న గోశాలకు గడ్డి వితరణ

**చందుర్తి జూన్ 19 ప్రభాతవార్త:**



వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలకు చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి పొన్నాల మహేందర్ రావు, నిట్టు రాములు రెండు టన్నుల పచ్చి గడ్డిని గురువారం అందజేశారు, గోశాలలో పశువులు అనారోగ్యంతో మృత్యువాత పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మహేం దర్ రావు,రాములు గడ్డి వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో రాజన్న భక్తులు లింగం పేట రైతులు చందర్ రావు, రామరావు, బోడపట్ల జెలేందర్, ఈగ రాజు, రవి, ప్రవీణ్, ప్రతాప్,జలగం కృష్ణ రావు,కర్రె రవి, తదితరులు సహాయ సహకారాలు అందించారు, మల్యాల గ్రామానికి చెందిన టెంట్ హౌస్ మనోహర్ ఆటోను సమకూర్చారు, లింగంపేట ఎంపీటీసీ రమేష్ రావు పలువురిని చైతన్య పరుస్తూ రాజన్న గోశాలకు గడ్డిని తరలిస్తున్నారు.ఇంకా చుట్టూ గ్రామాలలో ఎవరి వద్ద అయిన మిగులు గడ్డి ఉంటే స్వామి వారి కోడెలకు ఇచ్చి పుణ్య కార్యక్రమంలో పాల్గొనాలని రమేష్ రావు పిలుపునిచ్చారు.

## చందుర్తిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**చందుర్తి జూన్ 19 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం రాత్రి విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ తెలిపారు, మద్యం తాగి వాహనాల నడుపుతున్న వారి వాహనాలను సీజ్ చేశారు, వాహనాల కాగితాలు లేని వారికి జరిమానాలు విధించారు,రోడ్డు ప్రమాద నివారణకు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**రుద్రంగి ప్రభాతవార్త :**



రుద్రంగి మండల కేంద్రంలోని భారతదేశ భావి ప్రధాని ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను . ఇంద్ర చౌక్ వద్ద ఘనంగా కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏ ఎం సి చైర్మన్ చిలకల తిరుపతి , డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో గురువారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు, ఏ ఎం సి చైర్మన్ చిలకల తిరుపతి మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడయాత్ర కార్యక్రమంలో భాగంగా బీసీ కుల గణన నినాదాన్ని తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రంలో అమలు చేశాడని గుర్తు చేశారు, రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన బీసీ కులగనన దేశానికి ఆదర్శమైందన్నారు, రానున్న రోజు ల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయవలసిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం నరసయ్య, గండి నారాయణ, మాజీ ఉపసర్పంచ్ బైర గంగ మల్లయ్య, కొమిరా శంకర్, కేసిరెడ్డి నర్సి రెడ్డి, మాడిశెట్టి అభిలాష్, ఎర్రం అరవింద్, సూర యాదయ్య, ధర్నా మల్లేశం, వడ్ల నారాయణ, శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేల్పమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో వేల్పమ్మ తల్లికి గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మేకలను బలి ఇచ్చి మొక్కులను చెల్లించుకున్నారు. ప్రజలందరినీ చల్లంగా చూడాలని తల్లిని వేడుకున్నారు.

# వేములవాడ వార్త

## ఏఎస్ఐగా పదోన్నతి

**ప్రభాతవార్త కొనరావుపేట:**



కోనరావుపేట మండల పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న మంథని లక్ష్మణ్ ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే చేతుల మీదుగా స్టారు అమర్చి పదోన్నతి పత్రాన్ని అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. తనకు ఏఎస్ఐగా పదోన్నతి రావడం సంతోషంగా ఉందని, విధి నిర్వహణలో తనవంతు బాధ్యత సక్రమంగా నిర్వహిస్తానని, సహకరించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త కోనరావుపేట:**



కోనరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టీ పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవితేజ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4000కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర చేసి బడుగు బలహీన వర్గాలను యువతను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు. 2029 ఎన్నికలలో రాహుల్ గాంధీ తప్పకుండ ప్రధానమంత్రి అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్లు మాందాల లింబయ్య, మ్యాకల ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ కరెడ్ల రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహ చారి సీనియర్ నాయకులు బొర్ర రవీందర్, రాస రవీందర్ రెడ్డి,వంగపెల్లి శోభన్, కార్తిక్, నవీన్ పాల్గొన్నారు

## చందుర్తిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**చందుర్తి జూన్ 19 ప్రభాతవార్త:**



భారతదేశ భావి ప్రధాని ఏఐసీసీ అదినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్య క్షులు చింతపంటి రామస్వామి, జెడ్పిటిసి నాగం కుమార్ నేతృత్వంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు, మండల పార్టీ అధ్యక్షులు రామస్వామి మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడయాత్ర కార్యక్రమంలో భాగంగా బీసీ కుల గణన నినాదాన్ని తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రంలో అమలు చేశాడని గుర్తు చేశారు, రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన బీసీ కులగనన దేశానికి ఆదర్శమైందన్నారు, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయవలసిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్లు ఇందూరి మధు, నాగుల శంకర్, మర్రి కృష్ణ నాయకులు గో ట్టి ప్రభాకర్, పులి సత్యం,ముస్కు ముకుంద రెడ్డి, సంతపురి బాలు, నేతి కుంట జలపతి, దూది శ్రీనివాసరెడ్డి, చంటి ఏసుదాసు, బాణాల రవీందర్ రెడ్డి, ధర్మపురి శ్రీని వాస్, భీమరాజ్ కనకరాజ్, ముస్కు మల్లారెడ్డి, గంట మల్లేశం, బట్టు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలి

**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

మార్చి 2026 నాటికి బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లిని ప్రకటించాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన తెలిపారు. గురువారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఎం.చందన సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బాలలహక్కుల సంరక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సిడిఎస్ ప్రాజెక్టు ద్వారా నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాల నుంచి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకం, 6 సంవత్సరాల లోపు పిల్లలకు అందించే పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు



ఎం.చందన మాట్లాడుతూ, జిల్లాలో బాల్య వివాహాలను నివారించేందుకు పెద్దపెల్లి జిల్లాలో అధికారులు అద్భుతంగా పని చేస్తున్నారని, మార్చి 2026 నాటికి బాల్య వివాహాలు రహిత జిల్లాగా పెద్దపల్లి ప్రకటించాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం జిల్లాలో పకడ్బందిగా అమలు చేయాలని, ఎక్కడా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగడానికి వీలు లేదని, ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు స్కానింగ్ సెంటర్ల పై గట్టి నిఘా పెట్టాలని ఆదేశించారు. జిల్లాలో అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లల వివరాలు సేకరించి ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా గురుకులాలో చేర్పించామని అధికారులు తెలిపారు. పిల్లల పై జరిగే అఘాయిత్యాల నివారణకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి కరుణాకర్, జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, ఎసిపిలు కృష్ణ, రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యలకు సరైన పరిష్కారం

**మంథని ప్రభాతవార్త :**




గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల కు భూభారతి చట్టంతో సరైన పరిష్కారం లభిస్తుందని, రైతులు ఈ చట్టాన్ని ఉపయోగించుకొని లబ్ది పొందాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు గురువారం మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో భూ భారతి చట్టం పై రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో తహశిల్దార్ కుమారస్వామి రైతులకు భూ భారతి చట్టం గురించి వివరించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ధరణి తో పేరుకుపోయిన సమస్యలన్నిటికీ భూభారతి చట్టం చక్కని పరిష్కారం చూపిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భూభారతి చట్టాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూ సమస్యలపై రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిల్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది సతీష్, మధుకర్, వరలక్ష్మి, శ్రీనివాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ నిరసన

**బెస్ట్ అవైలేబుల్ స్కీం పెండిరగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

బెస్ట్ అవైలేబుల్ స్కిం పెండింగ్ నిధులను విడుదల చేయాలని కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్ ముందు గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ బెస్ట్ అవైలేబుల్ స్కీం నిధులు విడుదల చేయాలని, 2025-2026 సంవత్సరానికి నూతనంగా అడ్మిషన్స్ తీసుకోవాలని అన్నారు. సుమారుగా ఎస్సీ విద్యార్థులు 19000 మంది, ఎస్సీ విద్యార్థులు 6000 మంది విద్యా పొందుతున్నారని, సుమారు145 కోట్ల రూపాయల వరకు నిధులు విడుదల చేయాల్సి ఉందని, కానీ 2 సంవత్సరాలు పెండింగ్ నిధులు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ పాఠశాల యాజమానులు విద్యార్థులను మరి తల్లిదండ్రులను ఫీజులు కట్టాలని ఇబ్బందులు పెడుతున్నా పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బెస్ట్ అవైలేబుల్ స్కీం పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, 2025-26 సంవత్సరానికి బెస్ట్ అవైలేబుల్ స్కీంను అమలు చేయాలని వినతిలో పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయకపోతే భవిష్యత్ పోరాటాలకు వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొదుంపల్లి శ్రావణ్, వినోద, సూరజ్, సురేష్, అనిల్, రవీందర్, రమేష్ తదితరులున్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**మంథని రూరల్ ప్రభాతవార్త :**



కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగు దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జె ఏ సి నాయకులు కోరారు. గురువారం మంథని లోని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో కార్మిక సంఘాల జేఏసీ సమావేశం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రాజేందర్ ఐఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరైనారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను దూకుడుగా అమలుపరుస్తున్నాడని దేశంలో కులాలు మతాలు ప్రాంతాల మధ్యన గొడవలు సృష్టిస్తూ మతోన్మాద విధానాలను కొనసాగిస్తున్నారని విమర్శించారు స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో కార్మికులు సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి కార్మికులకు ఉరితాళ్ళుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గం మీద పెద్దఎత్తున దాడిని పెంచారని అన్నారు ఈ విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మంథని ప్రాంతంలో కార్మికులు కర్షకులు రైతులు అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు తోకల రమేష్ ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి .అశోక్ నాయకులు గొల్లపల్లి చంద్రయ్య ,బాధ శ్రీనివాస్ బావు రవి, చిప్పకుర్తి చందు సింగారపు గట్టయ్య, ఎడ్లపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీమన్న స్వామి గుడిలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



పాలకుర్తి మండలంలోని కుక్కల గూడూరులో బీమన్న స్వామి గుడిలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీమన్న స్వామి కృప ఆశీస్సులతో రైతులందరూ ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని, వర్షాలు సమృద్ధిగా పడాలని వేడుకున్నారు.

# మంథని వార్త

## దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**మంథని ప్రభాతవార్త :**



దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మంథని మున్సిపల్ పరిధి బోయిన్ పేట వాసులకు బిజెపి పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కేంద్రంలో ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాల గురించి వారు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్, నాయకులు వోజ్జాల మురళీకృష్ణ, బోయిని పేట వాసులు ఓద్నాల శ్రీనివాస్, పోలు కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

**ఎడ్ల వెంకటమ్మ చారిటీ ఫౌండర్ ఎడ్ల శ్రీనివాస్**

**మంథనిరూరల్ , ప్రభాతవార్త:**



ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని మంథని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్ అన్నారు. ఎడ్ల శ్రీనివాస్ తల్లి ఎడ్ల వెంకటమ్మ పేరు మీద ఏర్పాటు చేసిన ఎడ్ల వెంకటమ్మ చారిటీ ఆధ్వర్యంలో గురువారం మంథని మండలం పోతారం గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది పటేల్ ఐ కేర్ ఆస్పత్రి సహకారంతో గ్రామస్తులకు ఉచిత రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చారిటీ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్య శిబిరానికి సహకరించిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు ఆరోగ్య విధానాలపైన అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చారిటీ సభ్యులు ఎడ్ల సుమంత్, బండారి సమ్మయ్య, ఎడ్ల ఆదిత్య, బండి లిరిష్, తోగారి నరేందర్, సమ్మరాజు, రమేష్, శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్, మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, వైద్యులు సురేష్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, కోఆర్డినేటర్ శ్రీకాంత్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించినందుకు ధన్యవాదాలు

**గోదావరిఖని,ప్రభాతవార:**

గోదావరిఖని లోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో వాకర్స్, యోగ, జిమ్ ఇతర వ్యాయామాల కొరకు వచ్చే వారు కోతులను చూసి భయబ్రాంతులకు గురవుతున్నారని కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించినందుకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ధన్యవాదాలు తెలిపారు. కోతులు రోజు గుంపులు గుంపులుగా స్టేడియంలో మనుషలు మీదకి వచ్చి దాడి చేస్తున్నాయని, రామగుండం నగర పాలక సంస్థ అధికార యంత్రాంగానికి ఫిర్యాదు చేస్తే స్పందించి సింగరేణి స్టేడియంలో గత రెండు, మూడు రోజులుగా స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి కోతుల బెడద తీర్చడానికి బొన్లు ఏర్పాటు చేసి అందులో బంధించి అడవులకు తరలిస్తున్నందుకు నగరపాలకసంస్థ అధికార యంత్రాంగానికి మద్దెల దినేష్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చాలా వరకు డివిజన్లలో కూడా ఇండ్ల మీదకు వచ్చి ప్రజలను వానరులు భయబ్రాంతులకు గురి చేస్తున్నాయని, డివిజన్లలో కూడా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన భారాస పార్టీ కార్యకర్త బొమ్మగాని తిరుపతి ఇటీవలే ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తో మరణించగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు అలాగే మండలం లోని ముంజపల్లి గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పందిల్ల రాజిరెడ్డి ఇటీవలే ఓ ప్రమాదంలో గాయపడగా వారిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు ,మండల బారాస నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం

ధర్మపురి,ప్రభాతవార్త:



నేరాల నియంత్రణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలో నెంబర్ ప్లేట్స్ లేని వాహనాల గురించి గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా 11 వాహనాలను అదుపులోకి తీసుకొని జరిమానా విధించారు. అలాగే వాటికి నిబంధనల కనుగుణంగా నెంబర్ ప్లేట్స్ అమర్చిన తర్వాత తిరిగి వారికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం ప్రజల సైతం సహకరించాలని సూచించారు. మండలంలోని ఏ ప్రాంతంలోనైనా అనుమానాస్పదంగా తిరిగినట్టు కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా 100 నెంబర్ కు డయల్ చేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలు

తంగళ్ళపల్లి ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించమని అన్నారు.రాహుల్ గాంధీ త్యాగాలు,సేవలు చేసిన కుటుంబం నుండి జన్మించినటువంటి వ్యక్తి అని కొనియాడారు. దేశ ప్రజల బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై భారత్ జోడో యాత్ర నిర్వహించి దేశ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఆయన ఆశయాలకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ముందుండి నడవాలని పిలుపునిచ్చారు. గతంలో రెండు పర్యాయాలు ప్రధానమంత్రి అవకాశం వచ్చిన దేశ ప్రగతిని ఆశించి తృణప్రాయంగా త్యాగం చేశారని కొనియాడారు.రాహుల్ గాంధీ నిండు, నూరేళ్లు ఆయురురోగ్యాలతో ఉండి ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ గాంధీ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలోని న్యూ హరిజనవాడలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు హైదరాబాదులో నివాసముంటున్న ధర్మపురికి చెందిన ముత్యాల వెంకటేష్ రూ.10 వేలు విలువగల నోటు పుస్తకాలు,పెన్నులు, ఇతర సామాగ్రిని గురువారం పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ నిరుపేదలు కావడంతో ధర్మపురికి చెందిన రంగ హరినాథ్ రెండు రోజుల క్రితం వెంకటేష్ ను సంప్రదించి పుస్తకాలు పంపిణీకి సహకరించాలని కోరాడు. దాంతో వెంకటేష్ స్పందించి ఇట్టి సాయం అందించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకతార, లక్షీ ్మనరసింహ స్వచ్ఛంద సంస్థ సభ్య లు రంగు లక్షీ ్మ నరహరి, కొండ వినయ్, పప్పుల శ్రీనివాస్, స్తంభం కాడి జగదీష్ , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నంది విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, పట్టణ శాఖ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష ్మణ్ ,అప్పం తిరుపతి, సింహరాజ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు

◆రైతుల నుండి అనూహ్య స్పందన

◆భారీగా రైతుల నుండి వచ్చిన దరఖాస్తులు

ఎండపల్లి ,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు అనూహ్య స్పందన వచ్చింది ఏ సదస్సులో చూసినా రైతులు ప్రజలు భారీగా దరఖాస్తులు సమర్పించినారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి తప్పుల తడకగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తొలగించింది. ఆ స్థానంలో భూభారతిని ప్రవేశపెట్టింది. భూభారతిలో ఉన్న చట్టాలను రైతులకు ఉపయోగపడే విధంగా గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండలంలో ఈనెల మూడో తేదీన రెవెన్యూ సదస్సు ప్రారంభించారు. ప్రతిరోజు ఒక రెవెన్యూ గ్రామంలో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. మండలంలో ఇంచార్జ్ తహసీల్దార్ ఏ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులు గురువారం వరకు కొనసాగాయి,చివరి రోజైనా మారేడుపల్లి తో రెవెన్యూ సదస్సులు ముగిశాయి కాగా మండల వ్యాప్తంగా రైతుల నుండి 1054 అపరిష్కృత దరఖాస్తులు రావడం జరిగిందని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెంటనే పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తామని సందర్భంగా అధికారులు తెలిపారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, గిర్దవర్ అన్వేష్,జూనియర్ సహాయకులు సిహెచ్ సాయి కుమార్ ,మహేష్ ,సుమలత రికార్డు అసిస్టెంట్ అనసూర్య, కంప్యూటర్ ఆపరేటర్ కరుణాకర్, శ్రీధర్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు,లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గొల్లపల్లి మార్కెట్ యార్డు ఆవరణ లో కేక్ కట్ చేసి, పుట్టిన రోజు వేడుకల ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ చైర్మన్ భీమ సంతోష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ మాజి సర్పంచ్ లు చిర్ర గంగధర్, సరసాని తిరుపతి రెడ్డి, పురం శెట్టి వెంకటేష్ , మాజి ఎంపిటిసి దాసరి తిరుపతి, మాజి ఉప సర్పంచులు కొండ వెంకటేష్,అవునురి శ్రీధర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపల్లి గంగన్న, కొంద్ర గంగారెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు ఒరగంటి తిరుపతి, కొక్కుల జెలందర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌతమ్, ప్రధాన కార్యదర్శి ఓర్సు విజయ్,సుద్దాల శేఖర్ ,ఆకుల సుమన్ నల్ల విక్రమ్ రెడ్డి సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాకర్‌రావును పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామానికి చెందిన సురిగినేని కమలాకర రావు ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగా గురువారం మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు.ఆరోగ్య విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలేంధర్, మాజీ ఎంపిపి నక్క శంకర్, వైఎస్ ఎంపిపి ఆవుల సత్యం, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గందె వెంకట మాధవరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లాల నారాయణ రెడ్డి, ఇప్ప మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, లక్ష ్మణ్ రావు, అంజిత్ రావు, రంజిత్ రావు, గంగారెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

◆ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

◆ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టిజిడబ్ల్యూఐడిసి, టిజిఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ టిజిడబ్ల్యూఐడిసి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జడ్పీహెచ్ఎస్ రామగుండం పాఠశాలకు 40 లక్షలు సిఎస్ఆర్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు వెంటనే ఎస్ఎంసి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు వారం రోజులలో ప్రారంభం కావాలని అన్నారు. టిజిఎంఎస్ఐడిసి చేపట్టిన పెద్దపల్లి ఆసుపత్రి భవనం నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ఫస్ట్ ఫ్లోర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి ఆసుపత్రికి అప్పగించినట్లు సర్టిఫికెట్ సమర్పిస్తే సంబంధిత చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. జిజిహెచ్ గ్రౌండ్ ఫ్లోర్ నందు 98 లక్షలతో మరమ్మత్తు పనులు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రతిపాదనలు పక్కాగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పెద్దపల్లి ఆసుపత్రిని సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన రాహుల్ గాంధీ జన్మదిన సంబరాలు..

◗రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్ గాంధీ : ఒడితల ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





భారత తొలి ప్రధాని జవహ ర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబంలో అణ గారిన ప్రజల కోసం అశాకిరణంగా భారత రాజ్యాంగ పరిరక్షకు డిగా దేశ ప్రజలకు ని స్వార్థంగా సేవలంది స్తున్న రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియో జకవర్గంలోని హుజు రాబాద్, జమ్మి కుంట, వీణ వంక, ఇల్లంద కుంట, కమ లాపూర్ మండ లాల పరిధిలో నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆధేశాల మేరకు నియోజకవర్గంలో అంబరాన్నంటే సంబరాలతో వందలాది కేకులు కట్ చేసి, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఘనంగా ఏర్పాటు చేసిన వేదికలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఏఐసిసి ఆగ్రనాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అతి భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ జోడో న్యాయ యాత్ర నిర్వహించి, దేశంలోని యువతకు చేరువై వారిలో చైతన్యాన్ని నింపారని, అన్ని వర్గాల సమస్యలను ప్రత్యేక్షంగా ప్రజలను కలిసి తెలుసుకుని, తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టి, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసారని ప్రణవ్ అన్నారు. నిండ నూరేళ్లు భగవంతుని ఆశీస్సులతో రాహుల్‌గాంధీ జీవించి, భారతవనిని పరిపాలించాలని కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు.

జమ్మికుంట గాంధీచౌక్‌లో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒడితల ప్రణవ్ అధేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట దేవాస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్నల ఆధ్వర్యంలో నిర్వహించిన రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఆబాలగోపాలాన్ని సృష్టించాయి. ఈ సందర్భంగా కోటి, రమేష్‌లు కేకు కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ దేశిని కోటి మాట్లాడుతూ కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ దేశానికి ప్రధానిగా రెండుసార్లు అయ్యే అవకాశం వచ్చిన వదిలివేసి, దేశ ఆర్థిక ప్రతిష్టత కోసం, సమగ్రత కోసం మన్మోహన్‌సింగ్‌ను ప్రధానిగా చేసిన ఘనత రాహుల్ గాంధీ కుటుంబానికి దక్కుతుందన్నారు.





వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేసారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో అపర అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతరామచంద్రస్వామి దేవాలయంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి, కేకులు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసారు.

ఇది ఇలా ఉండగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిటి శివచరణ్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆధేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్ మండలాలలో యూత్ కాంగ్రెస్ నేతలు రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా భారీ సంఖ్యలో కేకులు కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ జన్మదినం వేడుకలలో హుజురాబాద్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ చైర్మన్ గూడురి రాజేశ్వరి స్వామిరెడ్డి, కొలుగూరి కిరణ్, సొల్లు బాబు, అఫ్జల్, మాజీ మార్కెట్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, తాళ్లపెల్లి రమేష్, సదానందం, పుల్ల రాధతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనగా, జమ్మికుంట గాంధీచౌక్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ డైరెక్టర్ సూర్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని సదానందం, శ్రీహరి, పిట్టల రమేష్, సదానందం, రవి, అనిల్, లింగారావు, మహేందర్, మల్లయ్య, యండి సలీంలతో పాటు పలువురు నాయకులు పాల్గొనగా, ఇల్లందకుంట దేవస్థానంలో జరిగిన రాహుల్ జన్మదిన వేడుకలలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, గూడెపు సారంగపాణి, సంపత్, రామకృష్ణ, ప్రశాంత్, మహేష్, ఓదెలు, పరమేశ్వర్, కిషన్‌రెడ్డి, తిరుపతిరెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొనగా, రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి నాగరాజు, బుడిగే శ్రీకాంత్, దొడ్డె సంధ్య, చైతన్య, రమేష్, రాజ్‌కుమార్, వినయ్, శ్రీకాంత్, అజయ్, వెంకటేష్, జావిద్, సూర్యరెడ్డి, శివలతో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికే ఉంది

◆ ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

◆ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాన్ని పాలించే సత్తా గాంధీ కుటుంబానికి చెందిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకే దేశ భద్రత విషయంలో జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ నుండి మొదలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిసారి రాజీ పడలేదని స్పష్టం చేశారు. కానీ ఇటీవల కేంద్రంలోని బిజెపి ప్రధాన భాగస్వామ్య ఎన్డిఏ ప్రభుత్వం పాకిస్తాన్ యుద్ధం విషయంలో అవలంబించిన ధోరణి యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ తో యుద్ధానికి సన్నద్ధం అయ్యే ముందు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారని, కానీ యుద్ధం విరమించే ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు అన్ని రాజకీయ పక్షాలు కేంద్రానికి ఇట్టి విషయంలో సంపూర్ణ మద్దతు ఇచ్చినప్పటికీ, ప్రధాని నరేంద్ర మోడీ అవలంబించిన వైఖరి ప్రజలను విస్మయానికి గురి చేసిందన్నారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన జూడో యాత్ర తో ఆయన పరిణితి చెందిన విధానం,

నిబద్ధత, అంకుటిత దీక్ష, సత్తా దేశ ప్రజలం దరూ గమనించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో కుల గణన చేపట్టి దేశానికే ఆద ర్శంగా నిలిచారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్య క్ర మంలో జిల్లా గ్రంథా లయ సంస్థ అధ్య క్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేం దర్, బిరుదు కృష్ణ, చిలుక సతీష్, వేగోళం అబ్బ య్య గౌడ్, దన్నా యక్ దామోదర్ రావు, కుమార్ కిషోర్, పన్నాల రాములు, తదితరులు పాల్గొన్నారు.





